



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 73 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా శనివారం 24 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 73 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST SAT 24 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## అమెరికా టారిఫ్‌లపై కనీసం నోరెత్తరు

### మోడీ సర్కార్‌పై రాహుల్ గాంధీ ఫైర్



**పెన్ పవర్ డెస్క్:** మోడీ సర్కార్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. మోడీ పరిపాలనలో భారత ఆర్థిక వ్యవస్థ డెడ్ ఎకానమీగా మారిందని విమర్శించారు. అమెరికా సుంకాలు భారత వస్త్ర పరిశ్రమను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయని.. వస్త్ర ఎగుమతిదారులకు కేంద్రం ఆదుకోవడం లేదని మండిపడ్డారు. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడుతున్న సుంకాల సమస్యను మోడీ సర్కార్ పరిష్కరించడం లేదని నిప్పులు చెరిగారు. హర్యానాలోని ఒక వస్త్ర కర్మాగారాన్ని శుక్రవారం (జనవరి 22) రాహుల్ గాంధీ సందర్శించారు.

- మిగతా2లో

## ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం



- తన వల్లే ఇరాన్‌లో 800 మందికి పైగా ఉరిశిక్షలు ఆగిపోయాయన్న ట్రంప్
- తాము మరణ శిక్షల నిర్ణయమే తీసుకోలేదన్న మొవాహెది
- తప్పుదారి పట్టించే ప్రచారం చేయవద్దని మీడియాకు విన్నపం

- మిగతా2లో

## భారత బ్యాడ్మింటన్ దశ దిశ మార్చిన క్రీడాకారిణి సైనా



- సైనా నెహ్వాల్‌పై మంత్రి నారా లోకేశ్ ప్రశంసల జల్లు
- భారత బ్యాడ్మింటన్ గతిని మార్చిన క్రీడాకారిణి అని కితాబు
- సైనా క్రీడా ప్రస్థానం యువతకు ఆదర్శమని వెల్లడి
- ఆమె తదుపరి ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్ష

**పెన్ పవర్ డెస్క్:**ప్రముఖ బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఆట నుంచి వైదొలగిన సందర్భంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత క్రీడా రంగానికి ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సైనా నెహ్వాల్ నిజమైన మార్గదర్శకురాలని, భారత బ్యాడ్మింటన్ దశ దిశను మార్చిన ఘనత ఆమెకే దక్కుతుందని లోకేశ్ పేర్కొన్నారు. కేవలం తన పట్టుదల, అత్యుత్తమ ఆటతీరుతో భారత బ్యాడ్మింటన్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని మంత్రి ప్రశంసించారు. సైనా క్రీడా ప్రయాణం

- మిగతా2లో

## మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం...

### బ్యాంకర్లు కూడా సహకరించాలి

- దావోస్ పర్యటన ముగించుకుని నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరైన సీఎం
- టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎంఎస్ఎంఈలకు ఊతమిస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వెల్లడి
- డ్వాక్రా సంఘాల ఖాతాలపై విధిస్తున్న 15 రకాల ఛార్జీలను తగ్గించాలని సూచన
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10 కోట్లు విరాళమిచ్చిన యూనియన్ బ్యాంక్



**పెన్ పవర్ డెస్క్:**"టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, పేదలకు అండగా నిలిచేందుకు మా ప్రభుత్వం తరపున శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ క్రమంలో బ్యాంకర్లు కూడా ఉదారంగా వ్యవహరించి మాకు సహకరించాలి..." అని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకు బ్యాంకులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా నేరుగా సచివాలయంలో జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్బీసీ) సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ రుణాల తీరుతెన్నులపై సుదీర్ఘంగా సమీక్షించారు.

**ఎంఎస్ఎంఈలే ఆర్థిక ప్రగతికి ఇంజిన్లు**

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) బలోపేతం కావడం అత్యంత ఆవశ్యకమని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు.
"బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. వీటిని ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. పేద, ధనికుల మధ్య అంతరాలు తగ్గాలంటే బడుగు వర్గాలకు ఆర్థిక చేయూత అందాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

**నమ్మకమే పెట్టుబడి... బ్రాండింగే బలం**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని, విచ్చలవిడిగా అప్పులు తేవడం వల్ల వడ్డీ భారం పెరిగిందని సీఎం గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై ఉన్న క్రెడిబిలిటీ కారణంగా తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు.
"క్రెడిబిలిటీ, బ్రాండింగ్‌కు మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ-షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల రుణాలను రీ-షెడ్యూల్ చేయడం ద్వారా రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలిగాం," అని సీఎం వివరించారు. ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన సాగుతోందని,

- మిగతా2లో

## జగన్ ఫొటోను తీసేయడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు

- చంద్రబాబు చేపట్టిన భూసర్వే ఓ దిక్కుమాలిన సర్వే అన్న పేర్ని నాని
- కూటమి ప్రభుత్వం ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్న
- జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:** చంద్రబాబు చేపట్టిన భూ సర్వే దిక్కుమాలిన సర్వే అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రైతులకు ఏ ఒక్క సమస్యనైనా పరిష్కరించిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో చేపట్టిన

- మిగతా2లో

## నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల గతేంటి?

### హోం మంత్రి అనితపై జేసీ అసంతృప్తి



- తన గన్ లైసెన్స్ రెన్యూవల్ చేయడం లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపణ
- ఎన్ని లేఖలు రాసినా హోం మంత్రి అనిత స్పందించడం లేదని వ్యాఖ్య
- ఇది ఎమ్మెల్యేను, తనను అవమానించడమేనని జేసీ ఆవేదన

- మిగతా2లో




## ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...

### భారీగా ఆయుధాలు తరలిస్తున్న అమెరికా!

- ఇరాన్ అణు కార్యక్రమం కొనసాగిస్తే మళ్లీ దాడులు తప్పవన్న ట్రంప్
- అమెరికా హెచ్చరికలతోనే ఇరాన్ ఉరిశిక్షలు నిలిపివేసిందన్న వాదన
- మధ్యప్రాచ్యానికి తరలివస్తున్న భారీ యుద్ధ విమాన వాహక నౌకలు
- ఇరాన్ అల్లర్లలో 20 వేల మందికి పైగా మరణించినట్లు అంచనా
- శాంతి స్థాపన కోసం 'బోర్డ్ ఆఫ్ పీస్' ఏర్పాటు చేసినట్లు ప్రకటన

- మిగతా2లో

## కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి



- అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్న షర్మిల
- రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని విమర్శ
- మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్న

- మిగతా2లో

## కేటీఆర్ చాలా దుర్మార్గుడు.. ఆయనకు క్యారెక్టర్ ఎక్కడుంది..?



**పెన్ పవర్ డెస్క్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ చాలా దుర్మార్గుడు అని.. ఆయనకు క్యారెక్టర్

- మిగతా2లో

## కేరళలో మార్పు అనివార్యం..

### అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది



- గుజరాత్‌లోనూ బీజేపీ విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందన్న మోదీ
- కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అవినీతిని అంతం చేస్తామన్న ప్రధాని
- కేరళ ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన ఇచ్చే బీజేపీ వైపు చూడాలని వ్యాఖ్య

- మిగతా2లో

## మేడారం జాతరపై కేంద్రం ఫోకస్..

### రూ.3 కోట్ల 70 లక్షలు విడుదల

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ
- విడుదల చేసిన గిరిజన, పర్యాటక మంత్రిత్వ శాఖలు



**పెన్ పవర్ డెస్క్:** గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ, గిరిజన మంత్రిత్వ శాఖలు రూ.3 కోట్ల 70లక్షలు విడుదల చేశాయి.

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# దేశభక్తిని పొందించిన జనగణమన

భారత జాతీయ గీతంగా జనగణమన 1911లోరవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన, మొదటిసారి పాడిన గీతాన్ని 1950 జనవరి 24న రాజ్యాంగ సభ స్వీకరించిన రోజు. జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతం లోని మొదటి భాగం ఇది. భారత జాతీయగీతం సంస్కృత పద భూయిష్టమైన బెంగాలీ భాషలో ఉంది. 1911 డిసెంబర్ 27 న కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటి సారిగా పాడారు. 1912 జనవరి లో ఈ గీతాన్ని "తత్వ భోదిని" అనే పత్రిక "భారత విధాత" అనే పేరుతో ప్రచురించింది. 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ముందుగా ఠాగూర్ సృష్టించారు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. భారతదేశ జాతీయగీతం 'జనగణమన' గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిజానికి 1911లోనే రాశారు. అదే ఏడాది డిసెంబర్ 27న కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో కూడా దానిని ఆలపించారు. ఆ తర్వాత కూడా జాతీయోద్యమం నేపథ్యంలో ఆ గీతాన్ని అనేక సార్లు, అనేక వేదికల మీద ఆలపించారు. అయితే ఇప్పుడు మనం వినే ట్యూన్‌లో కాకుండా, నిర్దిష్టమైన స్వర కల్పన లేకుండా, ఎవరికి నచ్చిన రాగంలో వాళ్లు పాడుకునే వారు. జనగణమనకు ఆ స్వరాన్ని కట్టింది ఒక ఐరిష్ జాతీయురాలైతే... దానికి వేదికైంది చిత్తూరు జిల్లా మదనపల్లె అనే విషయం చాలా మందికి తెలియని తెలియదు. భారత స్వాతంత్రోద్యమాన్ని బలపరిచిన డాక్టర్ అనీబిసెంట్ మదనపల్లెలో థియోసాఫికల్ కాలేజీని స్థాపించారు. ఐరిష్ జాతీయుడైన ప్రముఖ విద్యావేత్త జేమ్స్ హెన్రీ కజిన్స్ దాని ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. లండన్ మ్యూజిక్ కాలేజిలో చదువుకున్న ఆయన భార్య మార్గరెట్ కజిన్స్ అక్కడ సంగీతాన్ని నేర్పించేవారు. 1919లో దక్షిణ భారతదేశ పర్యటనలో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరోజు బెంగళూరు చేరుకున్నారు. అక్కడ ఉన్నపుడే ఆయనకు మదనపల్లె వాతావరణం, జేమ్స్ కజిన్స్ కవిత్వం అంటే చాలా ఇష్టమైన ఠాగూర్, కజిన్స్ అక్కడే ఉన్న విషయం తెలుసుకుని, ఆయన విశ్రాంతి కోసం మదనపల్లెలోని థియోసాఫికల్ కాలేజీ చేరుకున్నారు. ఠాగూర్‌కు ప్రశాంత వాతావరణం కలిగిన థియోసాఫికల్ కాలేజీలో ప్రతి బుధవారం భోజనాల తర్వాత విద్యార్థులంతా కలిసి పాటలు పాడేవాళ్లు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఠాగూర్, ఒక కార్యక్రమంలో పాల్గొని, ఆ సందర్భంగా ఆయన స్వయంగా తన గొంతుకతో జనగణమన ఆలపించారు. ఠాగూర్ కంఠస్వరం నుంచి వెలువడిన ఆ పాటకు విద్యార్థులంతా గొంతు కలిపారు. మార్గరేట్ కజిన్స్ కూడా ఆ సమయంలో అక్కడే ఉండి, పాటలోని దేశభక్తిని, జాతీయ భావాన్ని గమనించారు. కానీ అప్పటికి జనగణమనను ఎవరికి వారే తోచిన రీతిలో పాడుకునే వారు. ఎవరూ రాగయుక్తంగా పాడ లేదు. కనుక దానిని తానే స్వరబద్ధం చేయాలని నిర్ణయించు కున్నారు.తెల్లవారి ఆమె ఠాగూర్‌ను కలిసి జనగణమనను స్వరబద్ధం చేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. దీనికి అంగీకరించిన ఠాగూర్, ఆమెకు ఆ పాట అర్థాన్ని వివరించారు. దానికి స్వరం ఎలా ఉంటే బాగుంటుందో సూచించారు. తర్వాత మార్గరేట్ కజిన్స్ తన విద్యార్థినుల సహాయంతో ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటూ దానికి. బాణీ సమకూర్చారు. తర్వాత ఠాగూర్‌కు తాను కట్టిన స్వరాన్ని వినిపించారు. కొన్ని చిన్న చిన్న సంగీత పరికరాలతో విద్యార్థులు రాగయుక్తంగా పాడిన జనగణమన గీతాన్ని విన్న ఠాగూర్ ఆమెను ఎంతగానో అభినందించారు. బెంగాల్‌లో పుట్టిన జనగణమన గీతం మదనపల్లెలో స్వరాన్ని సమకూర్చు కున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెలో ఉన్న సమయంలోనే ఒక ఉదయాన థియోసాఫికల్ కాలేజీ ప్రాంగణం లోని చెట్టుకింద కూర్చుని జనగణమనను ఆంగ్లం లోనికి అనువదించారు కూడా. ఆ తర్వాత దానిని తన అందమైన చేతిరాతతో రాయడమే కాకుండా, కింది భాగంలో దాని పేరు 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని రాశారు. దాని కింద ఫిబ్రవరి 28, 1919 అని రాసి, సంతకం చేసి, మార్గరేట్ కజిన్స్‌కు బహుమానంగా ఇచ్చారు. మదనపల్లె కాలేజీ వదలివెళ్లే ముందు ఠాగూర్ దానిని 'దక్షిణ భారతదేశపు శాంతినికేతన్' అని కీర్తించారు. నిజానికి జనగణమన దేశభక్తి గేయం. 'జన గణ మన' ఇక నుంచీ మన కొత్త గణతంత్ర రాజ్యానికి జాతీయ గీతమనీ, దీన్ని అంతా గౌరవించి ఆదరించాలనీ 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఓ ప్రకటన చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత పాత్ర పోషించిన 'వందేమాతరం' గీతాన్ని కూడా జన గణ మనతో సమానంగా గౌరవించి ఆదరించాలి" అని ఆ రోజున రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 51ఏలో ఈ గీతాన్ని గౌరవించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రస్తావన కనిపిస్తుంది. "ప్రతి పౌరుడూ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి. జాతీయ పతాకం, జాతీయ గీతం వంటి రాజ్యాంగ ఆదర్శాలు, లక్ష్యాలు, సంస్థలను గౌరవించాలి" అని ఈ చట్టం పేర్కొంటున్నది. ప్రార్థనగా, కృతజ్ఞతగా పఠించే 52 సెకన్ల ఈ చిన్న గీతానికి ఉన్నంత గుర్తింపు , భారత దేశంలో, ప్రపంచంలో కూడా మరే గీతానికీ లేదు. మన జాతీయ గీతం దేశ సమైక్యతకు సరైన ప్రతీకగా నిలిచింది. జాతీయ గీతం, జాతీయ పతాకం పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు ప్రదర్శించడమంటే మాతృభూమిని గౌరవించు కోవడమే అవుతుంది. ఇది ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని నింపడానికి ఉపకరిస్తుంది. జనగణమన పాడినప్పుడు దాని అర్థాన్ని కూడా ఒక్కసారి మననం చేసుకోవాలి. దాని నేపథ్యాన్ని, అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించి, తర్వాత తరం వారికి చేర్చాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# కేటీఆర్ చాలా దుర్మార్గుడు.. ఆయనకు క్యారెక్టర్ ఎక్కడుంది..?

- మొదటి పేజి తరువాయి

ఎక్కడుంద న్నాడు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌తో పాటు నిజామాబాద్‌లో కేటీఆర్ వివిధ రకాల నార్కోటిక్ సరఫరా పెంచిందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని పబ్‌లు, క్లబ్‌లలో డ్రగ్స్ సప్లై పెంచిన ఘనత కేటీఆర్‌దని విమర్శించాడు. కేటీఆర్‌ను జైల్లో వేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి నూటికి నూరు శాతం అమ్ముడుపోయినట్లేనని అన్నాడు.

శుక్రవారం (జనవరి 23) కోరుట్ల పట్టణంలో పలువురు వ్యాపారవేత్తలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం పేరుతో కోట్లు మింగింది ఎవరు..? ఢిల్లీ లిక్కర్ స్కామ్ చేసింది ఎవరు..? ఫార్ములా ఈ కార్ రేస్ స్కామ్ చేసిందెవరు..? ఫోన్ ట్యాపింగ్ చేయించిందెవరు..? పదేళ్లు తెలంగాణను దోచుకున్నది ఎవరని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో జరిగిన అవినీతి అక్రమాల్లో కేటీఆర్ హస్తం లేకుంటే ఆయన కాలు ఉందా లేక కేసీఆర్ ముక్కు ఉందా అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ కంపెనీలనే దావోస్ తీసుకెళ్లి అక్కడ ఫొటోలు దిగుతున్నాడని.. తెలంగాణకు పెట్టుబడులు వచ్చిందేమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిని సొంత పార్టీ తీవ్రంగా అవమానిస్తోందని అన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం నిలబడ్డ జీవన్ రెడ్డిని ఈ వయసులో ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని, ఆయనను కూర్చోబెట్టి మాట్లాడి సమస్య పరిష్కరించాలన్నారు. ఇక ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియదని ఎద్దేవా చేశారు. రైతులకు లాభం చేకూర్చడానికి పసుపు బోర్డు ప్రణాళిక బద్ధంగా పని చేస్తుందని తెలిపారు.

# మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి

- మొదటి పేజి తరువాయి

బ్యాంకర్లు కూడా అదే నమ్మకంతో ముందుకెళ్లాలని సూచించారు.

**రైతులకు, డ్వాక్రా మహిళలకు దన్ను**

వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 2.96 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. అయితే, కౌలు రైతులకు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. "డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను (ఫీూం) తీర్చిదిద్దాలి. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే పరిస్థితి రాకూడదు" అని సీఎం స్పష్టం చేశారు. అలాగే, డ్వాక్రా గ్రూపుల బ్యాంక్ ఖాతాలపై ప్రస్తుతం 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, వీటిని తగ్గించి మహిళలకు ఊరట కల్పించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

**ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకుల క్యూ**

రాష్ట్రంలో స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకులు పెద్ద ఎత్తున మద్దతు తెలపడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని ప్రధాన హబ్‌కు యూనియన్ బ్యాంక్, రాజమండ్రికి ఎస్బీఐ, అనంతపురానికి కెనరా బ్యాంక్, విశాఖకు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతికి ఇండియన్ బ్యాంక్, విజయవాడకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని బ్యాంకర్లు తెలిపారు. లీడ్ బ్యాంకుగా వ్యవహరిస్తున్న యూనియన్ బ్యాంక్, తన సీఎస్సార్ నిధుల నుంచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ. 10 కోట్లు విరాళం ప్రకటించింది. అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మార్చేందుకు బ్యాంకులు తమ కార్యాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం కోరారు. భూ రికార్డుల ప్రక్షాళన, క్యూఆర్ కోడ్ ఆధారిత పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ ప్రక్రియను వివరించిన సీఎం, బ్యాంకులు కూడా ఖాతాల నిర్వహణలో క్యూఆర్ కోడ్ విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఇకపై జరిగే ఎస్ఎల్బీసీ సమావేశాలకు జిల్లాల కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి

కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఆర్థికసాయం చేయడంలో, అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఎంతో అన్యాయం జరుగుతోందని అన్నారు. కేంద్రాన్ని అభ్యర్థించడం కంటే... కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడమే బెటర్ అని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని షర్మిల అన్నారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరగక ముందే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు. పేద ప్రజల ఉపాధిని నిర్వీర్యం చేసే జాతీయ ఉపాధి హామీ కొత్త చట్టానికి మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. కొత్త చట్టంతో రాష్ట్రాలపై పెను ఆర్థిక భారం పడుతుందని చెప్పారు.

# ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...

మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయా? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇరాన్ లక్ష్యంగా మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ తమ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తే, అమెరికా నుంచి మరోసారి భీకర దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అణు ఆయుధాల తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తే సహించేది లేదని, అవసరమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని ట్రంప్ తేల్చిచెప్పారు.

**సైనిక మోహరింపుతో ఉద్రిక్తత**

ట్రంప్ హెచ్చరికలకు తగ్గట్టుగానే క్షేత్రస్థాయిలో అమెరికా సైనిక కదలికలు వేగవంతమయ్యాయి. అత్యాధునిక యుఎస్ఎస్ అబ్రహం లింకన్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను అమెరికా అరేబియన్ సముద్రం/పర్షియన్ గల్ఫ్ దిశగా తరలిస్తోంది. దీనికి తోడు ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగల్ జెట్‌లు, గగనతలంలోనే ఇంధనం నింపే కేసీ-135 ఎయిర్‌క్రాఫ్ట్‌లను అమెరికా సిద్ధం చేసింది. ఇరాన్ క్షిపణి దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు థాడ్ (ఌనూూణ), పేట్రియాట్ వంటి శక్తివంతమైన యాంటీ మిస్సైల్ సిస్టమ్స్‌ను మధ్యప్రాచ్యంలో మోహరించారు. ఇజ్రాయెల్, ఖతార్ వంటి మిత్రదేశాల్లో కూడా రక్షణ వ్యవస్థలను అమెరికా మరింత పటిష్టం చేయడం గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతకు అద్దం పడుతోంది.

**అణు కేంద్రాలపై ఆందోళన**

గత ఏడాది జూన్‌లో అమెరికా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఫోర్డో అణు కేంద్రంపై జరిగిన బంకర్ బస్టర్ దాడుల తర్వాత అక్కడి నుంచి సుమారు 400 కిలోల సుసంపన్న యురేనియం అదృశ్యమైందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఏడు నెలలుగా అంతర్జాతీయ అణు శక్తి సంస్థ తనిఖీలు నిలిచిపోవడంతో ఇరాన్ రహస్యంగా అణు ఆయుధాలను తయారు చేస్తోందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

**శాంతి చర్చలకు అవకాశం ఉందా?**

యుద్ధ వాతావరణం కనిపిస్తున్నప్పటికీ, ట్రంప్ 'బోర్డ్ ఆఫ్ పీస్' అనే కొత్త అంతర్జాతీయ సంస్థను ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. గాజా సమస్యతో పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపనకు ఈ సంస్థ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. అయితే, ఇరాన్ తన ప్రాక్సీల ద్వారా హోర్ముజ్ జలసంధిలో నౌకలను అడ్డుకోవడం లేదా ప్రతీకార దాడులకు దిగడం వంటివి చేస్తే పరిస్థితి చేజారిపోయే ప్రమాదం ఉంది. ఇజ్రాయెల్ కూడా తమ ఐరన్ డోమ్, అరో సిస్టమ్స్‌తో అప్రమత్తంగా ఉంది. మొత్తానికి ట్రంప్ మాటల్లో బెదిరింపులు ఉన్నప్పటికీ, చర్చలకు కూడా దారులు తెరిచే ఉంచినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. తన జోక్యం వల్లే ఇరాన్‌లో 800 మందికిపైగా నిరసనకారుల ఉరిశిక్షలు ఆగిపోయాయని ట్రంప్ పేర్కొనడంపై ఇరాన్ న్యాయవ్యవస్థకు చెందిన అగ్ర ప్రాసిక్యూటర్ మొహమ్మద్ మొవాహెది తీవ్రంగా స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధాలని ఆయన స్పష్టం చేశారు.

నిరసనకారులకు సామూహికంగా మరణ శిక్షలు విధించాలనే నిర్ణయమే ఇరాన్ ప్రభుత్వం ఎప్పుడూ తీసుకోలేదని మొవాహెది తెలిపారు. ఎవరికీ ఉరిశిక్షలు విధించలేదని, అరెస్టయిన వారి సంఖ్య కూడా ట్రంప్ చెప్పినంత పెద్దగా లేదన్నారు. ఈ విషయంలో తప్పుడు వార్తలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచారం చేయొద్దని అంతర్జాతీయ మీడియాను ఆయన కోరారు.

ఇదే అంశంపై ట్రంప్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్‌లో వందల మంది నిరసనకారులకు విధించబోయే ఉరిశిక్షలను అమెరికా ఒత్తిడి కారణంగా అక్కడి అధికారులు రద్దు చేశారని వ్యాఖ్యానించారు. తాను జోక్యం చేసుకోకపోయి ఉంటే 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయేవని, తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో ఇరాన్ పాలకవర్గం వెనక్కి తగ్గిందని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను ఇరాన్ ప్రభుత్వం పూర్తిగా ఖండిస్తూ, అవి వాస్తవానికి దూరమని స్పష్టం చేసింది.

# కేరళలో మార్పు అనివార్యం..

గుజరాత్‌లో బీజేపీ విజయం ఒక నగరం నుంచి ప్రారంభమైందని, అదే తరహా విజయం కేరళలోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల తిరువనంతపురం నగరంపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ, కేరళలో మార్పు అనివార్యమని ఆయన జోస్యం చెప్పారు. కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చివేస్తాయని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేవలం రెండు కూటములను మాత్రమే చూశారని ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఈ రెండు కూటములు రాష్ట్రాన్ని నాశనం చేశాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రజలు మూడో ప్రత్యామ్నాయం వైపు చూస్తే అభివృద్ధి, సుపరిపాలన సాధ్యమవుతాయని బీజేపీని ఉద్దేశించి అన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల జెండాలు మాత్రమే వేరని, వారి అజెండా మాత్రం ఒక్కటేనని ఆయన విమర్శించారు. ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం ఇప్పుడు అవసరమని, ఆ బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బీజేపీపై నమ్మకం ఉంచి కేరళ ప్రజలు తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. "శబరిమలలో జరిగిన బంగారం దొంగతనంపై విచారణ జరిగేలా చూడటం ఈ మోదీ హామీ" అని ఆయన వ్యాఖ్యనించారు.

# భారత బ్యాడ్మింటన్ దశ దిశ మార్చిన క్రీడాకారిణి సైనా

- మొదటి పేజి తరువాయి

ఎంతోమంది భారతీయ యువతలో స్ఫూర్తి నింపిందని, పెద్ద కలలు కనేలా చేసిందని తెలిపారు. మైదానంలో భయం లేకుండా ఎలా పోటీపడాలో నేటి తర్వానికి ఆమె నేర్పించారని అన్నారు. సైనా వదిలి వెళుతున్న ఈ గొప్ప వారసత్వానికి దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆమె తన తదుపరి జీవితంలోనూ మరిన్ని విజయాలు సాధించాలని, భవిష్యత్తు సాఫీగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నారా లోకేశ్ తన సందేశంలో వెల్లడించారు.

# నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల గతేంటి?

టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మరోసారి తనదైన శైలిలో వార్తల్లో నిలిచారు. ఈసారి ఏకంగా సొంత పార్టీకి చెందిన హోం మంత్రి వంగలపూడి అనితపైనే ఆయన బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. తన గన్ లైసెన్సును రెన్యూవల్ చేయడం లేదంటూ మంత్రి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు లేఖలు రాసినా హోం మంత్రి పట్టించుకోవడం లేదని, ఇది తనను, స్థానిక ఎమ్మెల్యేను అవమానించడమేనని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. "నాకు ఈ రోజు గన్‌మెన్లు లేరు. హోం మంత్రికి ఎన్నిసార్లు లెటర్లు రాసినా పట్టించుకోలేదు. మీరు నన్ను, ఎమ్మెల్యేను అవమానిస్తున్నారు. మాకు కూడా బాధలు ఉంటాయి. అనితమ్మా.. ఇది నా తప్పో, నీ తప్పో, పోలీసుల తప్పో తెలియదు కానీ, ఇది ఎమ్మెల్యేకు జరిగిన అవమానం" అని వ్యాఖ్యానించారు. గన్ లైసెన్సులు కూడా రెన్యూవల్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నామని జేసీ ఆవేదన వ్యక్తం చేశారు. "నా పరిస్థితే ఇలా ఉంటే ఇక పార్టీ కార్యకర్తల పరిస్థితి ఏమిటి?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కనీసం తమ వినతులను కూడా పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.

# మేడారం జాతరపై కేంద్రం ఫోకస్..

- మొదటి పేజి తరువాయి

కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం 'గిరిజన సర్క్యూట్ పేరిట' గతంలో రూ.80 కోట్లతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా పలు అభివృద్ధి పనులను కూడా చేపట్టింది. యునెస్కో గుర్తింపు లభించిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ.140 కోట్లు ఖర్చుచేస్తోంది. అమ్మవా ర్లకు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి, చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌక ర్యార్థం జాతర జరిగే నాలుగు రోజుల పాటు, దక్షిణ మధ్య రైల్వే శాఖ 30 ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతోంది.

# అమెరికా టారిఫ్‌లపై కనీసం నోరెత్తరు

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమానితో మాట్లాడాడు. వ్యాపారం ఎలా సాగుతుంది.. అమెరికా సుంకాలు ఏ మేర ప్రభావం చూపుతున్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాని మాట్లాడుతూ.. వస్త్ర పరిశ్రమ శ్రమతో కూడుకున్నదని.. దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. గతంలో అమెరికా నుంచి పెద్ద ఎత్తున ఆర్డర్లు ఉండేవని, 50 శాతం సుంకాల తర్వాత ఆర్డర్లు లేక వ్యాపారం డీలా పడిపోయిందని.. సుంకాలు ఇంకా పెరిగితే పరిశ్రమలు మూతపడిపోతాయని రాహుల్ గాంధీతో చెప్పాడు. ఈ మేరకు వస్త్ర పరిశ్రమను సందర్శించిన వీడియోను రాహుల్ గాంధీ శనివారం (జనవరి 23) సోషల్ మీడియాలో పోస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీని లక్ష్యంగా విమర్శలు గుప్పించారు.

"అమెరికా 50 శాతం సుంకాలు, యూరప్‌లో ధరలు తగ్గడం, బంగ్లాదేశ్, చైనా నుండి తీవ్రమైన పోటీ కారణంగా భారత వస్త్ర పరిశ్రమ.. వస్త్ర ఎగుమతిదారులు తీవ్రంగా దెబ్బ తింటున్నారు. ఇది ఉద్యోగాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతోంది. -పరిశ్రమలు మూతపడుతున్నాయి. మొత్తం వస్త్ర రంగంలో గందరగోళం ఉంది. భారత వ్యాపారాలు, భారతీయ కార్మికులకు ప్రాధాన్యతనిచ్చే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని భారతదేశం పొందడం అత్యవసరం" అని రాహుల్ పేర్కొన్నాడు. కేంద్రం సుంకాల సమస్యను పరిష్కరించకపోవడంతో వస్త్ర వ్యాపారులు తీవ్రంగా దెబ్బ తింటున్నారని.. 4.5 కోట్లకు పైగా ఉద్యోగాలు, లక్షలాది వ్యాపారాలు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ అమెరికా సుంకాలపై నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇకనైనా ఈ విషయంపై దృష్టి పెట్టాలని సూచించారు.

# జగన్ ఫొటోను తీసేయడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు

- మొదటి పేజి తరువాయి

సమగ్ర భూ సర్వేనే ఇప్పుడు చంద్రబాబు అనుసరిస్తున్నారని అన్నారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన పేర్ని నాని.. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లపై మంత్రి అనగాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వే చేసి ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లను తీసుకుని, కేవలం అందులో ఉన్న జగన్ ఫొటోను తీసేయడమే తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రెవెన్యూ మంత్రికి రెవెన్యూ వ్యవస్థపై కనీస అవగాహన ఉందా అని నిలదీశారు. 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రైతుల ఇబ్బందులపై ఎప్పుడైనా ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. తక్కెళ్లపల్లిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సర్వే ఎందుకు ముందుకు సాగడం లేదని నిలదీశారు. జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని, ఆ సర్వేనే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఫాలో అవుతోందని అన్నారు. జగన్ హయాంలో ఆరు వేల గ్రామాల్లో సమగ్ర భూ సర్వే పూర్తయిందని గుర్తు చేశారు. ఆ సర్వేకు ఉపయోగించిన పరికరాలే ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం వినియోగిస్తోందని తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ శాఖ కలిసి ఏపీలో ఆధునిక సాంకేతికతతో భూ సమగ్ర సర్వే నిర్వహించిందన్నారు. డ్రోన్ ప్లే డేటా, ఓఆర్ఐ కాపీలు, శాటిలైట్ లింక్ వంటి అత్యాధునిక సాంకేతికతతో జగన్ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే ప్రపంచంలోనే అద్భుతమైనదని పేర్ని నాని స్పష్టం చేశారు.

## ఏసుక్రీస్తు మహిమ ఆవరణంలో పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలు.సంగీత పాల్.



**మండపేట. పెన్ పవర్. జనవరి 23:**మండపేట పెద్దకాలవ వంతెన దగ్గర ఉన్న ఏసుక్రీస్తు మహిమ ఆవరణంలో పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలు ఏడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు చర్చి నిర్వాహకులు సంగీత పాల్ తెలిపారు. ఏసుక్రీస్తు మహిమ ఆవరణ చర్చి దగ్గర శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సంగీత పాల్ మాట్లాడుతూ ఈనెల ఆదివారం 25వ తేదీ నుండి శనివారం31వ తేదీ వరకు ఈ సభలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ క్రైస్తవ మహాసభల్లో ప్రజలు పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందాలని కోరారు. ఈ సభలలో ప్రసంగించేందుకు పలు రాష్ట్రాల నుండి ప్రసంగీకులు వస్తున్నారని సంగీత పాల్ తెలిపారు. ధర్మ వీర్ పాల్ మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా ఈ ప్రాంగణంలో ఈ సభలు నిర్వగుస్తున్నామని చెప్పారు. సభలలో పాలొన్న అనేకమంది దేవుని ఆశీర్వాదాలు పొందారని అన్నారు. సభలలో పాల్గొన్న వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సభలకు విచ్చేయు వారికి భోజన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సభలను ఘనంగా నిర్వహిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాషువా ప్రిన్స్ లీ, వాసంశెట్టి కిరణ్ పాల్, మేడిశెట్టి సత్తిబాబు, పిల్లి పరంజ్యోతి, చాపల వీరబాబు, పలివెల సుధాకర్, పెందుర్తి కిషోర్, లంక వెంకన్న, పువ్వల వినోద్, బొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# మంత్రి నారా లోకేష్‌పై ప్రత్యేక గీతం ఆవిష్కరణ

మంత్రి సుభాష్




**రామచంద్రపురం పెన్ పవర్, జనవరి 23:**రాష్ట్ర విద్య, ఐటీ,మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన సేవలను, నాయకత్వ లక్షణాలను ప్రతిబింబించేలా ప్రత్యేకంగా రచించిన గీతాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కూటమి పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్ నర్సన్న రచించి పాడిన ఆడియో,వీడియో పాటను రామచంద్ర పురంలో ఎల్ఈడి స్క్రీన్‌పై మంత్రి చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ,నారా లోకేష్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా యువత ఆశలకు ప్రతిరూపమని, అభివృద్ధికి మారుపేరుగా నిలిచారని ప్రశంసించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాల కల్పనలో ఆయన తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. యువతను ఉద్దేశించి రూపొందించిన ఈ గీతం,లోకేష్ ప్రజలతో ఉన్న అనుబంధం,వినూత్న ఆలోచనలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పాన్ని స్పష్టంగా చాటుతోందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్,రామచంద్ర పురం, రామచంద్రపురం రూరల్, కాజులూరు,కే.గంగవరం మండలాల అధ్యక్షులు ఉండవెల్లి శివ,కొత్తపల్లి శ్రీనుబాబు,చవ్వాకుల నారాయణ మూర్తి,మేడిశెట్టి రవికుమార్,గరికపాటి సూర్యనారాయణ,కొమరిన వీర్రాజు, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు చందమామ వాసు,ఎం.సి డైరెక్టర్ నారపురెడ్డి బలరాం,కంచుమర్తి బాబురావు, కవల నానాజీ,సుబ్రహ్మణ్యం,జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, దమ్మలపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్న నాయకులు నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈ గీతావిష్కరణ కార్యక్రమం కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసి యువతకు ప్రేరణగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు.

## ఏఎస్ఐగా పదోన్నతి పొందిన మాణిక్యంకు సత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23**: జగ్గంపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బర్రె మాణిక్యంకు ఏఎస్ఐ గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం జగ్గంపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై టి.రఘునాథరావు రావు ఆధ్వర్యంలో చిరు సత్కారం చేశారు. ముందుగా మాణిక్యం ఏఎస్ఐ యూనిఫామ్ ధరించి జగ్గంపేట స్టేషన్ కు హాజరయ్యారు. దీంతో ఏఎస్ఐ మాణిక్యాన్ని ఎస్ఐ రఘునాథరావు, సిబ్బంది శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 23:** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరులు. ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుక మండలం కే పెదపూడి గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో లోకేష్ బాబు పుట్టినరోజు వేడుక కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పేద మహిళలకు చీరలు ఫ్రూట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు తిరుమనాథం వీర హనుమంతు రావు, త్రీ మెన్ కమిటీ చైర్మన్. దొమ్మేటి సురేష్ కుమార్. పెచ్చేట్టి హరిబాబు. గొల్లకోటి నరేష్. ఎన్డీఏ కూటమి నాయకులు, మంద రాజేష్. బొరుసు రాజా. నూకపెయ్యి వర్మ. దాసరి శ్రీను. ఉందుర్తి పరంజ్యోతి. చిక్కం పల్లం రాజు. పితాని నాగరాజు. మోకా శీను. దంగేటి వెంకటేశ్వరావు. గుత్తుల కృష్ణ. ఏకుల సత్తిబాబు. తవీటికి శ్రీను. చిర్రా నాగరాజు, చుట్టుగుల్లా శ్రీను నవుంద్రు.నాని.నేదునూరి వెంకటరమణ. నేదునూరు రాంబాబు, చుట్టుగుల్లా రమేష్. కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్ని లోకేష్ బాబు పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు

# గొల్లపాలెంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





- పేదలకు వస్త్రదానం, కూటమి ప్రభుత్వ సేవలు
- మంత్రి సుభాష్, సత్యం హాజరు
- భారీగా తరలివచ్చిన జనం

**కాజులూరు, పెన్ పవర్, జనవరి 23:**కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ చంద్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం హాజరై వేడుకలను మరింత ఉత్సాహభరితంగా చేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నారా లోకేష్ యువ నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని,సేవ, సంకల్పం, సాంకేతికతతో రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందుతున్నారని అన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, యువత సాధికారత కోసం లోకేష్ చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదిగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఆర్భాటాలకు కాకుండా సేవే లక్ష్యంగా జన్మదినాలను జరుపుకోవాలనే ఆలోచనకు లోకేష్ జీవితం ఆదర్శమని, పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఆయన నిజమైన సందేశమని తెలిపారు.అనంతరం మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, డాక్టర్ చంద్రు వీర్రాజు చౌదరి, తాడి రామారెడ్డి ఆధ్వర్యంలో 300 మంది నిరుపేదలకు చీరలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ భారీ విందు ఏర్పాటు చేశారు. గ్రామమంతా సంబర వాతావరణంతో కళకళలాడింది. కేక్ కట్ చేసి గ్రామ ప్రజలు, కార్యకర్తలతో కలిసి లోకేష్ జన్మదిన వేడుకలను ఆనందంగా నిర్వహించారు.వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంటే అభివృద్ధికి చిరునామా అని పేర్కొంటూ, విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తున్నారని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా మారుతున్నాయని వివరించారు.లోకేష్ ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ చంద్రు వీర్రాజు చౌదరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత లోకేష్‌కే దక్కుతుంద న్నారు.ఇటీవల లావోస్‌లో పారిశ్రామిక వేత్తలతో జరిగిన చర్చలురాష్ట్రాభివృద్ధికి దోహదపడనున్నాయని తెలిపారు. అలాగే పలు గ్రామాల్లో రోడ్డు నిర్మాణాల కోసం మంత్రి సుభాష్ సుమారు రూ.200 కోట్ల నిధులు తీసుకువచ్చారని చెప్పారు. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి మరికొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ముందుగా టీడీపీ మండల అధ్యక్షులు చవ్వాకుల డాక్టర్ బాబు, సనపల ధనరాజు,శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ,అంగరకృష్ణ, కొల్లి హనుమంతు చౌదరి,చెల్లుబోయిన వెదుళ్లయ్య,వనం వీరబ్రహ్మం, పేపకాయల బాబ్జి,గత్తుల బుల్లిరాజు, స్వామి సాయిబాబు తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో సమస్యలు తగ్గాయని, ప్రజలు ఆనందోత్సాహాలతో ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, గరికిపాటి సూర్య నారాయణ,వి.గజలక్ష్మి ,జాస్తి విజయ లక్ష్మి,కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), రామచంద్రపురం రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, తాడి రామారెడ్డి, దేగల నాగేంద్ర, శలపాక సర్పంచ్ పోతుల గనిరాజు, కోట తాతబ్బాయి,సలాది శ్రీనివాసరావు, దడాల నాగార్జున, పుణ్య మంతుల రామకృష్ణ, వల్లు అర్జున్,మోకన వాడపల్లి, కొప్పిశెట్టి లక్ష్మీనారాయణ, నక్కా శ్రీను తదితరులు పాల్గొని లోకేష్ సేవలను కొనియాడారు.కూటమి నాయకుల ఐక్యతే రాష్ట్రాభివృద్ధికి బలమని స్పష్టం చేస్తూ, చౌదరి చేపట్టిన సేవా కార్యక్రమాలు గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నాయి.

01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# అంతర్వేది తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం






- జలజీవన్ మిషన్ రూ.17.33 లక్షలతో నూతన పథకం.
- జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 23:** అంతర్వేది గ్రామంలో దశాబ్దాలుగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు జలజీవన్ మిషన్ నిధులతో శాశ్వత పరిష్కారం లభించిందని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన రాజోలు ఎమ్మెల్యే దేవర ప్రసాద్ లు అంతర్వేదిలో నూతనంగా నిర్మించిన తాగునీటి పథకాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్వేది పల్లిపాలెం, గొంది, అంతర్వేది కర గ్రామాలకు గతంలో 12 కిలోమీటర్ల దూరం నుండి నీటి సరఫరా జరిగేదని, దీనివల్ల 50 గ్రామాలు దాటుకుని నీరు రావడంలో తీవ్ర అంతరాయం కలిగి రెండు మూడు రోజులకోసారి మాత్రమే నీరు అందేదని గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు రూ.17.33 లక్షల అంచనా వ్యయంతో స్థానిక మంచినీటి చెరువును అభివృద్ధి చేసినట్లు వివరించారు.10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువుకు రిటర్నింగ్ వాల్స్, నల్లమట్టి లేయర్ మరియు రక్షణ కోసం ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

శుద్ధీకరణ కు మూడు ఎం.ఎల్.డి. సామర్థ్యంగల రాపిడ్ సాండ్ ఫిల్టర్లు ప్లాంట్‌ను ఏర్పాటు చేసి, అత్యంత శుద్ధమైన నీటిని అందిస్తున్నారు. 60 కిలోలీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా అంతర్వేది దేవస్థానం, పల్లెపాలెం పంచాయతీ పరిధిలోని ఏడు ఆవాస ప్రాంతాలకు ప్రతి రోజూ నీటిసరఫరా జరుగు తుందన్నారు. . ఎమ్మెల్యే దేవర ప్రసాద్ మాట్లాడుతూ, నిరంతర నీటి సరఫరా కోసం ఇప్పటికే ఉన్న పైప్‌లైన్లకు కొత్త సీపీడబ్ల్యూ స్కీమ్‌ను అను సంధానం చేశామని, ఇకపై గ్రామాల్లో నీటి ఎద్దడి ఉండబోదని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీ ఏవీ ఎస్ ఎన్ రాజన్, జేఈ, గ్రామ సర్పంచ్, మ్యాక్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ తేజ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఎఐసిటిఇవాణి ప్రాయోజిత సదస్సు





**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 23:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఎఐసిటిఇ వాణి ప్రాయోజిత "ఎ. ఐ. ఆధారిత శక్తి ఆవిష్కరణలు మరియు వాతావరణానుకూల సాంకేతికతలు అంశం" పైసదస్సు ప్రారంభించారు. . ఈ కార్యక్రమం 23 శుక్రవారం నుండి 24 శనివారం వరకు రెండు రోజులు నిర్వహించబడుతుంది. ఈ రెండు రోజుల సదస్సు కోసం ఎఐసిటిఇవాణి ప్రోగ్రాంలో భాగంగా ₹2,00,000 మంజూరు చేయబడింది అని ఆదిత్య విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలియజేసినారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ - 2020 లో భాగంగా ప్రాంతీయ భాషలో విద్యార్థి యొక్క నైపుణ్యాలు పెంపొందించుకునే అవకాశాన్ని ఎఐసిటిఇ ప్రోత్సహిస్తోంది అని తెలిపారు. కావున ఈ యొక్క సదస్సు తెలుగులో నిర్వహించబడినది అని తెలియజేసినారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్ రిజిస్ట్రార్ డా. పెద్దపల్లి సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శక్తి రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో మరియు వాతావరణానుకూల సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో కృత్రిమ మేధస్సు (ఎ ఐ) పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలలు, పరిశోధనా సంస్థలు మరియు పరిశ్రమల నుంచి మొత్తం 65 మంది హాజరైనారు . వీరు ఎ ఐ ఆధారిత శక్తి ఆవిష్కరణలు మరియు వాతావరణానుకూల సాంకేతికతలు అంశంపై డాక్టర్ శేషగిరిరావు అంబటి,ప్రొఫెసర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం మరియు ఎనర్జీ ,విశాఖపట్నం మరియు డాక్టర్ సి.హెచ్. సంపత్ కుమార్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ ,ఎన్.ఐ.టి వరంగల్ తమ ఉపన్యాసాలతో అమూల్యమైన ఆలోచనలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి.శ్రీనివాస్ , ప్రో వైస్ ఛాన్సలర్ అకాడెమిక్స్ డాక్టర్ యస్ .రమాశ్రీ , రిజిస్టర్ డాక్టర్ జి.సురేష్, డీన్లు, డాక్టర్ ఏ.శరవణన్ , డాక్టర్ పి .ఎస్ .రంజిత్, విభాగాధిపతి డాక్టర్ ,యస్.డి.వి.వి.యస్.భీమేశ్వర రెడ్డి , కోఆర్డినేటర్ డాక్టర్ డా. ఎలుమలై పి.వి మరియు సహ-కోఆర్డినేటర్ డా. ఉజ్వల్ కిరణ్ రొక్కాల మరియు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి పూజలు





**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 23:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ విద్యా ప్రాంగణంలో గల సరస్వతి దేవి నిలయం నందు శుక్రవారం "వసంత పంచమి" సరస్వతీ దేవి జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా.నల్లమిల్లి శేషారెడ్డి,శ్రీమతి లక్ష్మీ రాజ్యం, ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి, శ్రీమతి శృతి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీరామ్ శర్మ,ప్రసాద్ ఆచార్యులు వేదోక్త మంత్రాల మధ్య ఉదయం 6-00 గంటలకు విఘ్నేశ్వర పూజ, 6-30 గం.లకు సరస్వతి అమ్మవారికి విశేష అభిషేకములు, 8-30ని.లకు సామూహిక అక్షరాభ్యాసాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.అలాగే సాయంత్రం 6-30గం. లకు సామూహిక కుంకుమార్చన, సహస్ర పుష్పార్చన, 8-00 గం.లకు నక్షత్ర హారతి, నీరాజనం మంత్రపుష్పం ప్రసాద వితరణ కార్యక్రమాలతో ముగిసాయి. సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొని అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఆదిత్య యాజమాన్యం తరపున పలక,బలపాలు పుస్తకాలు,పెన్నులు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో డా. నల్లమిల్లి శేషారెడ్డి,శ్రీమతి లక్ష్మీరాజ్యం దంపతులు,వైస్ చైర్మన్ డా. ఎన్. సతీష్ రెడ్డి,శ్రీమతి శృతి రెడ్డి, డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాస రెడ్డి, ఆదిత్య అధినేతల బంధువులతో పాటు ఆదిత్య సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు,వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

# ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మెకానికల్ విభాగంలో వర్క్ షాప్

**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 23:**గండేపల్లి మండలం, సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంట్రడక్షన్ టు కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ పై వర్క్ షాప్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు శుక్రవారం నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో ద్వితీయ & తృతీయ సంవత్సరం చదువుతున్న బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా, ఎన్.ఐ.టి. నుండి డా. టి. కార్తికేయ శర్మ పాల్గొన్నారు. ఈ వర్క్షాప్ లో భాగంగా కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ (సి.ఎఫ్.డి.) పై టి . కార్తికేయ శర్మ అతిథి ఉపన్యాసం ఇచ్చారు .ఈ ఉపన్యాసంలో సి.ఎఫ్ .డి. యొక్క ప్రాథమిక భావనలు, ఇంజనీరింగ్ లో దాని ప్రాయోగిక వినియోగం స్పష్టంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ సి.ఎఫ్.డి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ వర్క్షాప్ కి ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్, డీన్ అడ్మిస్ట్రేషన్ డా.వై.కె.స్.సుబ్బారావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. న్. స్టాన్లీ ఎబెనెజర్ మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 23**: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను అంబాజీపేటలో మండల శాఖ అధ్యక్షులు గూడాల ఫణి, కార్యదర్శి రవణం రాము ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు నాగాబత్తుల సుబ్బారావు. సమకూర్చిన దుప్పట్లు ను టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, కార్యదర్శి గంధం పల్లంరాజులు పేదలకు పంపిచేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, దంతులూరి శ్రీనురాజు, అరిగెల బలరామమూర్తి, మైపాల తాతాజీ, దువ్వూరి సురేష్, దొమ్మేటి సాయికృష్ణ, గుమ్మడి నాగమణి, దొమ్మేటి రామారావు, కత్తుల బాబులు, కొప్పినీడి ఈశ్వరరావు, ఉందుర్తి నాగబాబు, ఈతకోట నాగారజు, సత్యాల కొమదలరావు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా, భక్తిమయంగా లక్ష్మీనరసింహం స్వామి కళ్యాణ మహోత్సవం





**-జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ వర్, జనవరి 23:** అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం సంప్రదాయబద్ధంగా, భక్తిమయంగా సురక్షి తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహణ ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు భక్తుల సౌకర్యార్థం కల్పించాల్సిన వసతులపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ విశిష్టత పెరగడంతో భక్తుల తాకిడి కూడా ప్రతి ఏడాది పెరుగుతోందని ఆదిశగా అన్నిఏర్పాట్లు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. గతంలో ఉత్పన్నమైన సమస్యలు మరల పునరావృతం కాకుండా అప్ర మత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాలలో ఎటువంటి గ్యాప్ లకు తావుఇవ్వకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాల న్నారు. ఈ పవిత్రోత్సవంలో భక్తుల సౌకర్యం, భద్రత, సౌలభ్యం ప్రధానంగా ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు పక్కాగా చేప ట్టాలన్నారు .ఈ పవిత్రోత్సవంలో దర్శన ఏర్పాట్లు భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక శిబిరాలు, తాగునీరు, శౌచాలయాలు, వైద్య సౌకర్యాలు. వంటి వసతులు కల్పించాలన్నారు రవాణా, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణ. భద్రత, అగ్ని ప్రమాద నివారణ, సీసీటీవీ నియంత్రణ. విద్యుత్, నీటి సరఫరా, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు దివ్య మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగేలా సహకరించాల న్నారు. ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వ హించాలన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఆలయాన్ని సందర్శించి పూజాది కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. పాతరధాన్ని, ఆర్ డబ్ల్యూ ఎస్ చెరువు ను పరిశీలించారు. స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రం నవ నరసింహ క్షేత్రాలలో ఒకటని, ప్రధాన దేవత విగ్రహం పశ్చిమ దిశ వైపు ముఖం వైపు తిరిగి ఉండ టం విశిష్టత అన్నారు. సుదర్శన చక్రాన్ని కడిగిన చక్రతీర్థం స్థానికంగా ఉందని. ఈ తీర్థంలో స్నానం చేస్తే పాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకమన్నారు. రథసప్తమి నుండి మాఘ పౌర్ణమి వరకు దివ్య కళ్యా ణోత్సవాలు జరుగుతాయన్నారు. సుమారు తొమ్మిది రోజులు పాటు భక్తులు ఆలయాన్ని సందర్శిస్తారని పోలీసులు శాంతిభద్రతలు పరిరక్షించాలన్నారు అన్నదాన సత్రాలు భక్తులందరికీ ఉచితంగా భోజన వసతి కల్పిస్తాయన్నారు. కళ్యాణాన్ని భక్తులు కన్నులారా వీక్షించేలా తాత్కాలిక పందిళ్ళు సిట్టింగ్ ఏర్పాట్లు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కల్యాణోత్సవాన్ని దర్శిస్తే వివాహ సంబంధిత సమస్యలు తొలగుతాయనీ,కుటుంబ శాంతి, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసమన్నారు వేద పండితుల మంత్రోచ్ఛా రణలతో, అగ్ని సాక్షిగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం నిర్వహిస్తారన్నారు లక్షలాది మంది భక్తులు రాష్ట్రం నలు మూలల నుంచి హాజ రవుతారన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ రహదారులు అభివృద్ధి రాబోవు స్వామి రథోత్సవం కు బైపాస్ రోడ్ నిర్మించడం వల్ల తొక్కిసలాట లేకుండా ఉపయోగ పడుతుందని ఈఈ రామ కృష్ణ రెడ్డి తెలిపారు. .ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆర్డీవో కే. మాధవి, దేవాదాయ ధర్మా దాయశాఖ సహాయ కమిషనర్ వి. సత్యనారాయణ, ధర్మకర్తల మండలీ సభ్యులు జిల్లా అధికారు లు తదితరులు పాల్గొన్నవారు.





# ప్రజల సమస్యలకు వారధిగా ప్రజా దర్బార్

- రావులపాలెంలో కార్యాలయంలో ప్రజా దర్బార్ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**రావులపాలెం, పెన్ పవర్ జనవరి 23:**ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయడానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలు, రెవెన్యూ సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు, భూ వివాదాలు తదితర అంశాలపై పెద్ద సంఖ్యలో వినతులు అందాయి.

ప్రజా దర్బార్ ద్వారా వారానికి ఒకసారి ప్రజలను నేరుగా కలవడం వల్ల సమస్యలపై స్పష్టమైన అవగాహన వస్తుందని, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి సమస్యను సంబంధిత శాఖ అధికారులకు పంపించి, తక్షణమే పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం 206 వినతులు ప్రజా దర్బార్లో స్వీకరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేస్తూ, వారి సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేస్తోందని, ఈకార్యక్రమాన్ని క్రమం తప్పకుండా కొనసాగిస్తామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వెల్లడించారు.

# ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- ఎంపీడీవో హరికృష్ణ సత్యారెడ్డి




**గండేపల్లి, పెన్ పవర్, జనవరి ,23:**ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని స్థానిక ఎంపీడీవో హరికృష్ణ సత్యారెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్యాలయ సిబ్బందితోపాటు ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది తదితరులతో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యంపై గౌరవంతో మతం, జాతి, కులం, వర్గం, భాష తేడా ఇటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలోను నిర్భయంగా ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఈ విషయమై భావితరాలకు అవగాహన పెంపొందించుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినికల్ ద్వారా ప్రజలకు సేవల్లో పారదర్శకత, వేగం ఉండాలి



జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 23:**భూ పరిపాలన రెవెన్యూ అంశాలలో రీ సర్వే ప్రక్రియ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి రెవిన్యూ సిబ్బందికి దిశా నిర్దేశంచేశారు. శుక్ర వారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ భూ పరిపాలన రీ సర్వే ప్రక్రియ అమలు, పురోగతి, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై రెవెన్యూ సిబ్బందితో అవగాహన సమావే శం నిర్వహించారు. ఈ సమా వేశంలో పురోగతి, భూమి వివాదాలు, రెవెన్యూ రికార్డుల స్వచ్ఛకరణ అర్జీల పునరా వృతం తగ్గించడం వంటి కీలక అంశాల పై సిబ్బందికి పరిపూర్ణమైన అవగాహనను పెంపొం దించారు. రెవెన్యూ అంశాలు రీ సర్వే ద్వారా ప్రజలకు యాక్షన్ ప్లాన్ అందించి, ఐవిఆర్ ఎస్ ద్వారా అభిప్రాయాలు సేకరించడం, పారదర్శకత పెంచడం మీద దృష్టి సారించాలని ఆమె స్పష్టంచేశారు. భూ రికార్డుల నిర్వహణ, పట్టాదారు పాస్ పుస్తకాలలో ఎటువంటి తప్పులకు ఆస్కారంలేకుండా భూ యజ మాన్యాల హక్కుల రక్షణ, కొరకు, తాసిల్దార్లు, ఆర్వోలు, ప్రత్యేక దృష్టి పెట్టి సుపరిపాలన దిశగాముందుకు
సాగాలన్నారు. పార్వతీపురం మోడల్ ఆధారంగా సత్ఫలితాలు సాధించాలని అన్నింటికీ వేగవంతమైన పరిష్కా రాలు, ప్రజల సౌకర్యం, డిజిటల్ మానిటరింగ్‌లో భాగంగా మొబైల్ క్లినిక్‌లు ఏర్పాటుచేయాలని సూ చించారు. ఈ కార్యక్రమం ద్వారా భూ పరిపాలనపట్ల ప్రజల్లో నమ్మకం పెరిగి, అర్జీలు తగ్గు తాయన్నారు. డిఆర్ఓ కె. మాధవి ప్రసంగిస్తూ రెవెన్యూ సమ స్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపడుతూ పారదర్శకంగా డిజిటల్ దిశగా సుపరిపాలన అందించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించ కుండా నిబంధనల ప్రకారం పని చేయాలని ఆదేశించారు. భూ సంబంధిత సమస్యలు, ధ్రువ పత్రాల జారీ, ఫిర్యాదుల పరిష్కారంలో సిబ్బంది బాధ్యతా యుతంగా వ్యవహ రించాలని తెలిపారు. ఈ అవగా హన సదస్సు ద్వారా రెవె న్యూ క్లినిక్ ల పనితీరు మరింత మెరుగుపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే. ప్రభాకర్ వివిధ మండ లాల నుండి వచ్చిన రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు శ్రీ శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి ,23:**గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో వెంచేసిన శ్రీ శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి 9వ వార్షిక బ్రహ్మోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. కమిటీ తెలిపిన వివరాలు ప్రకారం 26వ తేదీ సోమవారం ఉదయం 8:15 నిమిషాలకు వీరభద్రుడు సంబరం, 27వ తేదీ మంగళవారం పూజలు ప్రారంభం, 28వ తేదీ బుధవారం ఉదయం నిత్య పూజలు, 108 కన్యకామణులతో ద్వాదశ నీరాజనంతో తొ పెద్దలు, గోవులతో భాజా భజంత్రీలతో శ్రీ స్వామివారి అమ్మవార్ల భారీ ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రామదండుతో శక్తి వేషధారణలతో రామమంత భారీ ఊరేగింపు నిర్వహించబడుతుందని అలాగే రాత్రి 8 గంటల నుండి వెంకన్న బాబు సేవ నిర్వహించడం జరుగుతుందన ఆలయ కమిటీ తెలిపింది. 29వ తేదీ గురువారం మృగశిర నక్షత్రయుక్త సింహాలగ్నమందు శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణం జరుగుతుందన్నారు. 30వ తేదీ శుక్రవారం సత్యదేవుని వ్రతం, పూర్ణాహుతి, దీక్ష విరమణ అనంతరం భారీ అన్నదానం నిర్వహించబడుతుంది అన్నారు. స్వామివారి కల్యాణమునకు గ్రామ సర్పంచ్ దొమ్మా శ్రీను శ్రీమతి రాణీ దంపతులచే పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, అందిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామ, గ్రామ ఇతురుల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## యువతకు ఆదర్శప్రాయుడు నారా లోకేష్ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**రావులపాలెం పెన్ పవర్ జనవరి 23:**భవిష్యత్ తరాల యువ నాయకుడిగా, కృషిపట్టుదలతో తనను తాను నిరూపించుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. నారా లోకేష్ జన్మదినాన్ని
పురస్కరించుకుని రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, అనేక మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ర్యాలి గ్రామ టిడిపి అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శి సమక్షంలో లోకేష్ కేకులు కట్ చేసి కార్యకర్తలు తినిపించాలి ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పేదలకు అన్నదానం నిర్వహించి, పార్టీ శ్రేణులంతా కలిసి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2009 నుంచి పార్టీ బాధ్యతలను భుజస్కందాలపై వేసుకుని కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్న నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. ప్రత్యర్థుల అవహేళనలు, వ్యక్తిగత విమర్శలను సహనంతో తట్టుకుని మాటలతో కాకుండా తన పనితీరుతో సమాధానం చెప్పారని తెలిపారు. విమర్శించిన వారిచేతే 'శభాష్' అనిపించుకునే స్థాయికి ఎదగడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల మధ్యకు వెళ్లి యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలను తెలుసుకున్నారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. పార్టీ అధినాయకుడిగా ఎక్కడి నుంచైనా పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ, తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ గెలవని నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించడం ఆయన పట్టుదలకు నిదర్శనమన్నారు. మంత్రిగా బాధ్యతాయుతమైన విద్యాశాఖను స్వీకరించి ప్రభుత్వ విద్యా ప్రమాణాలను పెంచుతూ, ప్రైవేట్ విద్యా సంస్థలకు పోటీగా అవకాశాలు కల్పిస్తున్నారని, విద్యార్థులను తనదైన శైలిలో ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ సంస్థను రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్‌కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తూ, జన్మదిన వేడుకలకంటే రాష్ట్ర భవిష్యత్తుకే ప్రాధాన్యం ఇస్తూ ప్రస్తుతం దావోస్‌లో పర్యటిస్తున్నారని తెలిపారు. ఇలాంటి నాయకుడు నేటి యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కొత్తపేట బోడిపాలెం వంతెన వద్ద కనకదుర్గమ్మ, ఆంజనేయ స్వామి ఆలయాల్లో నారా లోకేష్ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## తమిళనాడు కు బస్సు లో ఉద్యోగమేళాలో ఎంపికైన విద్యార్థులు




**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 23:** ఉద్యోగంలో చేరిన తర్వాత నిబంధనలను పాటిస్తూ, విధి నిర్వహణలో నిబద్ధత చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఉద్యోగాలలో ప్రవేశం కొరకు వెళ్లే యువతి యువకులకు పిలుపు నిచ్చారు. శుక్ర వారం వికాస ఉద్యోగమే ళాలో ఎంపికైన విద్యార్థు లను తమిళనాడు హోసూర్ కు చెందిన టాటా ఎల క్ట్రానిక్ కంపెనీకి ప్రత్యేక బస్సులో స్థానిక కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ జెండాఊపి ప్రయ ణాన్ని ప్రారం భించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల లో ఎంపికై, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్తున్న మీ అందరినీ ఉద్దేశించి మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రయాణం మీయొక్క జీవితంలో ఒక కీలకమైన మలుపని కష్టపడి చదివి, పోటీతత్వాన్ని ఎదు ర్కొని ఉద్యోగం సాధించినందుకు అందరికీ అభినందనలు తెలిపార ఒక్కొక్కరికి నెలకు రూ 19,400 సి టి సి, ఉచిత భోజన వసతి కూడా కల్పించడం జరుగుతుందన్నా రు. ఇతర రాష్ట్రాలకు వెళ్లిపనిచేయడం అంటే కేవలం ఉపాధి మాత్రమే కాదని కొత్త అనుభవాలు, సంస్కృతి, బాధ్యతలను స్వీకరించడం అన్నారు అక్కడ పనితీరుతోనే కాకుండా, మీ ప్రవర్తనతో, క్రమశిక్షణ తో, నిజాయితీతో మీ కుటుంబానికి, జిల్లాకు, మంచిపేరు తీసుకురావాలన్నారు ధైర్యంగా ముందుకు సాగుతూ నైపుణ్యా లను నిరంతరం నేర్చుకుంటూ అంచలంచెలుగా ఉన్నత పదవులు అలంకరించాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో పనిచేసే సమయంలో చట్టాలు, స్థానిక ఆచారాలను గౌరవిం చాలన్నారు సంపాదనలో కొంత భాగాన్ని పొదుపుగా పెట్టుకో వడం, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో పెట్టు కొని ప్రణాళికా బద్ధంగా జీవించడం చాలా అవసర మన్నారు. మీ కుటుంబం తో, ప్రభుత్వ అధికారులతో సత్సంబంధాలు కొనసా గిస్తూ ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేస్తే పరిష్కరించడం జరుగుతుందని హామీఇచ్చారు. మీరు సాధించిన విజయాలు మరెందరికో ప్రేరణగా నిలుస్తాయన్నారు. కష్టపడితే అవకాశాలు వస్తాయి అనడానికి మీ జీవితాలే సాక్ష్యంగా నిలుస్తాయన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మీ కలలను నిజం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ అందరికీ శు భాకాంక్షలు తెలిపారు. వికాస పిడి లచ్చారావు ప్రసంగిస్తూ 38 మంది అభ్యర్థులు కంపెనీలో జాయిన్ నిమిత్తం వెళు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కే. కాశీవిశ్వే శ్వరరావు, వికాస జిల్లా మేనేజర్ జి. రమేష్, రవితేజ తదితరు లు పాల్గొన్నారు.

## ఏపీ మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు




**అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం,పెన్ పవర్ జనవరి 23**
అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం (టీఎన్ఎస్ఎఫ్) నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ సతీష్ నాయకత్వంలో, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోదావరి నది మధ్యలోని ఇసుక తిన్నలపై సాండ్ ఆర్ట్ రూపంలో నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రూపొందించిన కళాఖండం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వినూత్న సాండ్ ఆర్ట్‌ను తిలకించిన ప్రజలు, యువత విశేషంగా ఆకర్షితులయ్యారు. కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ సతీష్‌ను అభినందించారు. యువతలో సృజనాత్మకతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు కొత్త ఆలోచనలకు ప్రేరణగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా విద్యారంగ సంస్కరణలపై యువతకు అపారమైన విశ్వాసం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

## అగ్ని ప్రమాద బాధితులకు గుడ్ సీడ్ సాయం




**అల్లవరం,పెన్ పవర్,జనవరి23:**అల్లవరం మండలం మొగలమూరు పంచాయతీ శిరిగట్లపల్లి లో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిళు పూర్తిగా దగ్ధమై బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. అగ్ని ప్రమాదంలో పల్లి ఏసుబాబు కుటుంబం సర్వం కోల్పోయి నిరాశ్రయులు అయ్యారు. విషయం తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సిపి సీనియర్ నాయకులు,గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు శుక్రవారం సాయం అందించారు. బాధిత కుటుంబాలకు,మంచం,వంటసామాగ్రి,నిత్యావసర సరుకులు,దుస్తులు, కూరగాయలను గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు ద్వారా అందజేశారు. సాయం అందించిన రమణారావుకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రొక్కాల చిన్ని,వెన్నపు రవి, చిలకపాటి వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు నేరేడుమిల్లి శ్రీనివాసరావు, పరమట రాజేష్,విప్పర్తి రమేష్,కుంచే అర్జున్,దాసరి అంజి,కొంకి మునింద్ర,పరమట మురళీ కృష్ణ,పరమట నాగరాజు,పోలినాటి భీమేష్, ముత్తాబత్తుల గణేష్, మణికంఠ,నూకపెయ్యి మనోజ్ కుమార్,వాకపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

# ఈస్ట్ జోన్ పోలీస్ సబ్ డివిజన్ లోకి మండపేట.

★ ఎస్పీ, డీఎస్పీ తో సర్కిల్ పోలీసులు భేటీ..

**మండపేట. పెన్ పవర్. జనవరి 23** :మండపేట నియోజకవర్గం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి తూర్పు గోదావరి జిల్లా లో గత ఏడాది డిసెంబర్ 31 న విలీనం అయింది. ఈ నేపథ్యంలో పోలీస్ సబ్ డివిజన్ రామచంద్రాపురం లో కొనసాగింది. కాగా శుక్రవారం నుండి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ పోలీస్ సబ్ డివిజన్ లోకి మారింది. ఈస్ట్ జోన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు అనపర్తి నియోజక వర్గం లోని అనపర్తి, బిక్కవోలు, పెదపూడి పోలీస్ స్టేషన్ లు ఉన్నాయి. వీటి తో బాటు మండపేట టౌన్, రూరల్ సర్కిల్ లోని మండపేట టౌన్, మండపేట రూరల్, రాయవరం, అంగర పోలీస్ స్టేషన్ లు ఈస్ట్ జోన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఉంటాయి. ఈ నేపధ్యంలో తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ , ఈస్ట్ జోన్ డీఎస్పీ బి. విద్యా లను రూరల్ సీఐ పి. దొర రాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సర్కిల్ ఎస్ఐలు వి.కిషోర్, డి.సురేష్‌బాబు, హరీష్‌లతో కలిసి వెళ్ళారు. సర్కిల్ పరిధి లో శాంతి భద్రతలు పరిపాలన కి సంబంధించిన వివిధ అంశాలను డీఎస్పీ బి విద్య తో చర్చించారు. బొమ్మూరు లోని ఎస్పీ కార్యాలయం సమీపంలో ఉన్న ఈస్ట్ జోన్ పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో భేటీ అయ్యారు. మండపేట నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లాలో విలీనం కావడం తో ఇక పోలీస్ కార్యకలాపాలు తూర్పు గోదావరి జిల్లా పోలీస్ పరిధిలో ఉంటాయనీ రూరల్ సి ఐ దొర రాజు స్పష్టం చేశారు.



## చదువుల తల్లి సరస్వతి దేవి జయంతి వేడుకలు





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 23:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం ర్యాలి లోని అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులచే స్థానిక అన్నపూర్ణ దేవాలయంలో సామూహిక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు చింతా తేజో విరాజ్ పుట్టిన రోజు సందర్భంగా పుస్తకాలు, పలకలు, స్టేషనరీ మరియు ప్రసాదం అందించారు. అంతేకాదు, స్థానిక కుటీర పరిశ్రమల్లో ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన వలస కూలి పిల్లల కోసం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు శ్యామ్, అన్నపూర్ణ, డాక్టర్ మోహిత్ సీతలు పాల్గొన్నారు. చిన్నారులు విద్యార్థిగా సరస్వతీ దేవి పూజలో పాల్గొని, పుస్తకాల ద్వారా జ్ఞానార్జనానికి ప్రేరణ పొందారు.

## విజ్ఞాన భారతిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 23**:మండల కేంద్రమైన కిర్లంపూడిలో వసంత పంచమి సందర్భంగా విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సరస్వతి పూజ కు 70 మంది విద్యార్థులు,తల్లిదండ్రులు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో సరస్వతీ పూజ, సరస్వతీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగపతినగరం సర్పంచ్ ప లతా రాంబాబు,కిర్లంపూడి సొసైటీ మాజీ చైర్మన్ చదలాడ బాబి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శరకణం రాజబాబు, మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు ఎడాలి రాంబాబు, వీ. సుబ్రహ్మణ్యం, ఖండవల్లి సూర్యనారాయణ, బాదంపూడి సూర్యనారాయణ, పోకల శివ శంకర ప్రసాద్, కంటా కాశీ విశ్వనాథ్ , పాఠశాల ప్రధానాచార్య ,గాడి శ్రీనివాస రావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా స్మశాన వాటిక పనులు



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 23** కాట్రేనికోన పంచాయితీ పరిధిలోని వేట్ల పాలెం, బూలవారిపేట, జిల్లెల్లవారి పేట, అడవిపేట గ్రామాలకు చెందిన స్మశాన వాటికలో తుప్పల తొలగించే పనులు సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా చేస్తున్నారు. నాలుగు గ్రామాలకు చెందిన ప్రజలు వాడుకునే ఈ స్మశాన వాటిక ను ఆయా గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు పనులు చేస్తున్నట్లుసర్పంచ్ తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు దీనిని ఉపయోగించు కోవడం జరుగుతుంది సుమారు 20 సంవత్సరాలనుండి ఈ స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల పెద్దలు, ప్రజలు సర్పంచ్ సుధాకర్ ద్రుష్టి కి తీసుకు రావడం తో అయన ఆదేశాలు మేరకు సెక్రటరీ జే వి వి సత్యనారాయణ పర్యవేక్షణ లో జే సి బి సాయం తో పనులు చేస్తున్నారు. ఇప్పటికే ఓల్డ్ అయినా పురం డ్రైన్ గట్టున ఉన్న బి సి, ఎస్సీ స్మశాన వాటిక, రామస్వామి తోట స్మశాన వాటికలను కొంత వరకూ అభివృద్ధి చేశారు. ప్రస్తుతం వేట్ల పాలెం సమీపంలో ఉన్న స్మశాన వాటిక పనులు ముమ్మరం గా చేస్తున్నారు.పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని స్మశాన వాటికలను స్థానిక అవసరాలు మేరకు అన్నింటిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23:** మండలంలోని రామవరం గ్రామ శివారున రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావుకు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి



రూ.10,120 నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు. జగ్గంపేట మండల పరిధిలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు.

# పుష్కరాలు వైభవంగా, సమర్ధవంతంగా ఏర్పాట్లు






**ముఖ్యమంత్రి చంద్రబాబు**
**జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 23:** గోదావరి పుష్కరాలు 2027 ఏర్పాట్లపై ఇప్పటి నుంచే ఘాట్లను పునరుద్ధరణ, భద్రత, రవాణా నీటి, ఆరోగ్యసేవలతో సర్వసన్నద్ధంకావాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం అమరావతి నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఘాట్లు అభివృద్ధి, అప్రోచ్ రోడ్లు భక్తుల సౌకర్యార్థం సివిల్ వర్క్ నిర్వహణ,భక్తుల రద్దీ, వసతి, శానిటేషన్ సమస్యలు లేకుండా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పనులు నిర్వహించా లన్నారు.పర్యాటకులను ఆకర్షించేలా సుందర ప్రదేశాలు, ఆలయాల అభివృద్ధికి దృష్టి పెట్టాలన్నారు అన్ని విభాగాల సమన్వయంతో పనులు చేపట్టాలని, కార్యాచరణ ప్రణాళికలను ప్రజెంటేషన్ రూపంలో సమర్పించాలని బడ్జెట్ అవసరాలు, మౌలిక సదుపాయాలపై చర్చించాలన్నారు. సమన్వయంతో పుష్కరాలు వైభవంగా, సమర్థవంతంగా జరిగేలా కృషి చేయాలన్నారు. గోదావరి పుష్కరాలు 2027 చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచి పోయేలా నిర్వహించేలా పాటు పడాలన్నారు.

గత అనుభవాల ఆధారంగా సమగ్ర ప్రణాళికలను రూపొందించి గోదావరి పుష్కరాలు మహా కుంభమేళా నిర్వహణ అనుభవాలను విశ్లేషిస్తూ, భవిష్యత్‌లో మరింత సమర్థవంతమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. గత

గోదావరి పుష్కరాల్లో ఎదురైన అధిక జనసందడి, ట్రాఫిక్ సమస్యలు, ఘాట్ ప్రవేశ నిష్క్రమణవద్ద గందరగోళం, శానిటేషన్ లోపాలు, అత్యవసర సేవలకు ఆటంకాలు వంటి అంశాలను గుర్తుచేస్తూ, అటువంటివి పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మహా కుంభమేళ లో కనిపించిన విస్తృత స్థాయి ప్రణాళిక, రంగాలవారీ పరిపాలన, ఆధునిక సాంకేతికత వినియోగం వంటి మంచి ఆచరణలను గోదావరి పుష్కరాల్లో అమలు చేయాలని తెలిపారు.

ముఖ్యంగా భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని ఘాట్లు సామర్థ్యాన్ని పెంచడం రంగాలవారీగా జనసందడి నియంత్రణ ఘాట్ల పరిసరాల్లో వాహన నిషేధం, శాటిలైట్ పార్కింగ్ సేవలు, వన్ వే సర్క్యులర్ ట్రాఫిక్ ప్లాన్ ద్వారా కేంద్ర స్థాయిలో పర్యవేక్షణ ఎఐ ఆధారిత క్రౌడ్ మేనేజ్ మెంట్ బహుభాషా డిజిటల్ అడ్వైజరీలు, భక్తుల తాకిడికి అనుగుణంగా వైద్య, శానిటే షన్, టెలికాం ఏర్పాట్లు తాత్కాలిక టెంట్ నగరాలు, పుష్కర్ నగర్ అభివృద్ధి అవసరాన్ని బట్టి బస్సుల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లా కలెక్టర్ తమజిల్లాకు సంబంధించిన వివరమైన డిపిఆర్లు సిద్ధం చేసి, ఘాట్లు, రహదారులు, వసతి, భద్రత, వైద్య సేవలు, పారిశు ధ్యం వంటి అంశాల్లో సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టంచేశారు. కోనసీమ ప్రాంతంలో మండువా లోగిళ్లు హోం స్టే కొరకు పర్యాటకులు భక్తులు ఎక్కువ మక్కువ చూపుతున్నారని ఆ దిశగా మరిన్ని మండువా లోగిళ్లను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ను ఆదేశించారు. గోదావరి పుష్క రాలు 2027ను ప్రపంచ స్థాయి, భక్తులకు సురక్షితమైన, సౌకర్య వంతమైన ఆధ్యాత్మిక మహోత్సవంగా నిర్వహించాలనే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ కోనసీమ జిల్లా లో 212 కిలోమీ టర్లు గోదావరి తీరం ఉన్నదని భక్తుల సౌకర్యార్థం కొన్ని ఘాట్లను ఎంపిక చేసి గత నాలుగు మాసాల నుండి సివిల్ వర్క్స్ చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి పాల్గొన్నారు.

## నేతాజీ సేవలు చిరస్మరణీయం- మంత్రి సుభాష్

**రామచంద్రపురం, పెన్ పవర్,జనవరి 23:**
స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా రామచంద్రపురంలోని శివాలయం వీధిలో ఉన్న నేతాజీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు నేతాజీ అని కొనియాడారు.ఆజాద్ హింద్ సేన స్థాపనతో పాటు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన పోరాటం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. యువత నేతాజీ ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఎస్కేపీపీ ట్రస్ట్ చైర్మన్ నాయుడు, కడియాల రాఘవన్,పెంకే సాంబశివరావు,శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్



గణేష్ శర్మ, కంచుమర్తి బాబురావు,తదితర కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్...



- యువతరానికి, తెలుగుదేశం పార్టీకి ఆశాజ్యోతి నారా లోకేష్....
- తన పనితీరుతో ప్రధాని మోడీ ప్రశంసలు అందుకున్న యువ నాయకుడు లోకేష్...
- నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు...

**గండేపల్లి పెన్ పవర్, జనవరి 23:** తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు, యువ మంత్రి నారా లోకేష్ భవిష్యత్తులో నారా చంద్రబాబు నాయుడు తరహాలో విజనరీ నాయకునిగా, ప్రజా నేతగా, ఉజ్వలమైన భవిష్యత్తుతో మరిన్ని ఉన్నత రాజకీయ శిఖరాలు అధిరోహిస్తారని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహనరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యనభ్యసించి, రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో సంక్షేమ పథకాల అమలు కోసం నారా లోకేష్ సూచించిన డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) విధానాన్నే నేడు దేశమంతా అనుసరిస్తోందని మోహనరావు గుర్తు చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అటువంటి విధానాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు నారా లోకేష్ అన్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చాక ప్రత్యర్థుల నుంచి అనేక రకాల దుష్ప్రచారాలను, విమర్శలను ఎదుర్కొన్నారని, అయినా అమేయమైన ధైర్యంతో ముందుకు సాగి గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. 2014- 19 మధ్య పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆ శాఖకే వన్నె తెచ్చేలా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలతో జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు స్వీకరించడం మనం చూసామన్నారు. 2019 తరువాత జగన్ తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేస్తూ, తెలుగుదేశం పార్టీని మనుగడ లేకుండా చేయాలనే దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీపై దాడి చేస్తూ, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేస్తూ పాలన సాగించిన కాలంలో నారా లోకేష్ సాహసోపేతంగా వాటన్నిటిని ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో కార్యకర్తలకు అండగా నిలబడ్డారన్నారు. యువగళం పాదయాత్రతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. పాదయాత్ర చెయ్యకుండా వ్యాన్లు, మైకులు సీజ్ చేయడం, వాలంటీర్లను అరెస్టు చేయడం వంటి ఎన్నో దుర్మార్గాలు నాడు జగన్ చేసినా ధీటుగా ఎదుర్కొని, ప్రజల్లోకి వెళ్లారని, ఇదే సమయంలో చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేస్తే పాదయాత్రను తాత్కాలికంగా ఆపివేసి ఆయనకు,పార్టీకి అండగా నిలిచి మరలా చంద్రబాబు జైలు నుంచి విడుదలైన తర్వాత పాదయాత్ర పూర్తి చేశారన్నారు. ఈ విధంగా ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకుని పట్టు వదలని విక్రమార్కుడిలా 3132 కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు.మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచి 39 సంవత్సరాలు అయిందని, అటువంటి నియోజకవర్గంలో 2019లో నారా లోకేష్ పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారని, అయినా పట్టు వదలకుండా ఎక్కడ ఓడిపోయానో అక్కడే గెలవాలని ఆ నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతూ ఆ నియోజకవర్గాన్ని కంచుకోటలా మార్చుకుని 91వేల ఓట్లతో రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజారిటీతో నారా లోకేష్ గెలిచారని కొనియాడారు. సాధారణంగా మంత్రిత్వ శాఖల్లో బరువు బాధ్యతలతో కూడుకున్న విద్యాశాఖను తీసుకోవడానికి ఎవరు ముందుకు రారని అయితే నారా లోకేష్ ఆ శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్నారన్నారు. మెగా డీఎస్సీతో 16,500 మంది ఉపాధ్యాయులను నియమించారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మొదలైన పథకాలతో విద్యా వ్యవస్థను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నారన్నారు.ప్రస్తుతం కూడా ఆయన దావోస్ పర్యటనలో ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, సుంకవిల్లి రమేష్, యాదగని నారాయణరావు, కంటిపూడిజిమ్మి,బొల్లిన వేణు, ముంగర సూర్యారావు, పెనుగాడి నాగరాజు, చంద్రు బ్రహ్మరాజు, రెడ్డి సుబ్బారావు, పోతుల బుల్లిదొర, చంద్రు శ్రీను, యలమాటి కాశి, సానిపిన్ని తాతారావు, యడ్ల తాతారావు, , ఇనపకోళ్ళ సంజీవయ్య, సుబ్బయంపేట బోండా శ్రీనుబాబు, గరికపాటి రమణ, గుర్రుపోటు దేవుడు, దేగల అప్పారావు, కొమ్ముకూరి శ్రీను, గుర్రం శేఖరు, జంగా వెంకటరెడ్డి,మాచిన బాబురావు, గునుపల్లి వీరబాబు, ఏక నాగరాజు, నాళం శ్రీను, భూసారి వెంకన్న జట్ల సూర్యనారాయణ, పిల్లి శ్రీను, కాకరపల్లి రాము, కొడెల్లి గంగరాజు,నాలం సత్తిబాబు, కోటాన చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారాన్ని తక్షణమే మంజూరు చేయించాలి.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 23**:కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం పలు గ్రామాల్లో గత రబీ,ఖరీఫ్ సీజన్ లలో ఏప్రిల్, మే, నవంబర్ నెలలో వచ్చిన భారీ తుఫానుల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని తక్షణమే మంజూరు చేయించాలని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శరకణం రాజబాబు, తహసీల్దార్ జె చిరంజీవిని కోరారు. ఈ మేరకు శుక్రవారం జె చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరకణం రాజబాబు మాట్లాడుతూ గత రబీ,ఖరీఫ్ సీజన్లలో భారీ తుఫానులవల్ల రెండు పంటలు నష్టపోవడమే కాకుండా,రైతులు అప్పులు పాలయ్యారన్నారు. అప్పట్లో నష్టపోయిన రైతుల పంటలకు పంట నష్టం సర్వే చేసి ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక పైసా నష్టపరిహారం ఇవ్వకపోవడం పట్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రెండు పంటలకు నష్టపరిహారం అందించి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని తహసీల్దార్ జె చిరంజీవిని రాజబాబు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుద్ధ పెదకాపు, పెంటకోట సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేపల్లి లో తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సమావేశం



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 23:** గండేపల్లి మండలం మల్లేపల్లి అనపరాజుపేటలో తూర్పు కాపు సంఘం మల్లేపల్లి గ్రామ అధ్యక్షులు బంటు వాసు మరియు కార్యవర్గం అధ్యక్షతన తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంక్షేమ సేవ సంఘం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పొలిటికల్ అనలిస్టు సోషల్ ఆక్టావిస్ట్ కోడిగుడ్ల రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు కాపు కులానికి కేంద్ర విద్యా ఉద్యోగానికి సంబంధించి కావాల్సిన రిజర్వేషన్ ఆంధ్ర రాష్ట్రంలో ఉత్తరాంధ్ర మినహా జిల్లాలో అమలు కాకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నా మన్నారు. గత డిసెంబర్ నెలలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఉభయ గోదావరి జిల్లాల కన్వీనర్ లోపింటి చిరంజీవి,కోడిగుడ్ల రాంబాబు, పైలా బోస్,అలమండ నాగేంద్ర, పీలా మహేశ్వరరావు ల ఆధ్వర్యంలో రిప్రెసెంటేషన్ ను ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి స్పందించిన కలెక్టర్ అపూర్వ భరత్ అర్జెంటు సర్క్యులర్ ఓబిసి మరియు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ కు సంబంధించి ఆర్డర్ ఇవ్వడం జరిగింది.ఈ విషయమై గ్రామసభ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఓబిసి రిజర్వేషన్ పైన యువత వేసిన పలు ప్రశ్నలకు రవికుమార్ వివరించడం జరిగింది.ఈ సమావేశానికి వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తూర్పు కాపు సంఘం నాయకులు, సభ్యులు హాజరయ్యారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# తండ్రికి తగ్గ తనయుడు మంత్రి నారా లోకేష్- జ్యోతుల నవీన్




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23:** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం శ్రీ ప్రజ్ఞా స్కూల్లో విద్యార్థులకు బుక్స్ పెన్నులు పంపిణీ చేసి విద్యార్థుల నడుమ లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా విద్యావ్యవస్థలో నూతన మార్పులు తీసుకురావటమే కాకుండా ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం అందిస్తూ తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేష్ పనితీరు రాష్ట్ర ప్రజలను ఆకర్షిస్తుందని ఆయన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం దేశ విదేశాలు తిరిగి పెట్టుబడి దారులను ఆకర్షిస్తూ రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొస్తున్నారని కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రాష్ట్రానికి రావలసిన అన్ని సంక్షేమ కార్యక్రమాల్ని తీసుకొస్తున్నారని అటువంటి యువ నాయకుడి నాయకత్వంలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్తకొండ బాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పీల మహేష్, రాయి సాయి, నాండ్ల చిరంజీవి, పాలు బాబు, కోడూరి రమేష్, నలమాటి ఆనంద్, సాంబత్తుల చంద్రశేఖర్, నాగిరెడ్డి అనిల్, వాకా రెడ్డి, హరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## జనార్ధనస్వామి కల్యాణోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 23;**మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీజనార్ధన స్వామి వారి 2026 వార్షిక కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో దేవస్థానం చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు, సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 27 మంగళవారం సాయంత్రం 5.45 గంటలకు కార్యక్రమాలకు ప్రారంభమవుతాయన్నారు. 28న బుధవారం గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపబడుతుందన్నారు. అలాగే 29న గురువారం భీష్మ ఏకాదశి సందర్భంగా కోలాహలంగా భక్తిశ్రద్ధలతో రథోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. శుక్ర, శని,ఆదివారాల్లో వివిధ వాహన సేవలు జరుగుతాయన్నారు. సోమవారం పుష్పోత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. భక్తులంతా పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆహ్వాన శుభ పత్రికలను కొత్తూరు సెంటర్ శ్రీ శంకర డెంటల్ క్లినిక్ అధినేత డాక్టర్ రమేష్ సహకారం అందజేశారు. ఆయనను ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, అంగర భగవాన్ ఆచార్యులు ఈ సందర్భంగా ఆయనకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్పెల్ బీ లో జిల్లా స్థాయిలో నిలిచిన విజేతలకు సత్కారం



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 23:**ఈనెల 22న కాకినాడలో జరిగిన జోనల్ స్థాయి స్పెల్ బీ పోటీల్లో డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ కోనసీమ జిల్లా తరుపున అంబాజీపేట మండల విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిచారని ఎం.ఈ.ఓలు కాండ్రేగుల వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ తెలిపారు. అయిదవ తరగతి చదువుచున్న కోటిపల్లి వినంభ్ర సాయి లాస్య, రెండవ తరగతి చదువుచున్న అంకం షణ్ముఖ శ్రీ, , పేరాబత్తుల యోజిత మండలంలోని వివిధ పాఠశాలలు నుండి జిల్లా స్థాయిలో పాల్గొని ఆర్ జేడి జి. నాగమణి చేతుల మీదుగా ధృవీకరణ పత్రం అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ను, సంబందిత ఉపాధ్యాయులును మండల విద్యా శాఖ అధికారులు శ ఎం ఆర్ సి భవనంలో దుశ్శాలువతో సన్మానించి నోట్ బుక్స్ బహుమతిగా అందచేసి అభినందనలు తెలియచేసారు.

## ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి ప్రాణ వాయువు ఆక్సిజన్ చాలా అవసరం



శ్రీ ప్రజ్ఞ చైర్మన్ బండారు నాగబాబు

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23:** మొక్కలను పెంచడం ద్వారా ఆరోగ్యాన్ని, ప్రకృతిని కాపాడుకోవచ్చని శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు అన్నారు. విద్యార్థులు పరిశుభ్రమైన గాలిని పీల్చడం ద్వారా శ్వాస కోస వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని ఉద్దేశ్యంతో శుక్రవారం శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల్లో ప్రతి తరగతి గదికి ఆక్సిజన్ మొక్కల కుండీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలలో ఉండడం వల్ల విద్యతో పాటు, వారికి ఆరోగ్య వంతమైన వాతావరణాన్ని కల్పించడం కోసం ఆక్సిజన్ ఇచ్చే మొక్కలు ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మల శ్వేత, కాలేజ్ ప్రిన్సిపాల్ కె.అభి, స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ తోట నాగలక్ష్మి, ఇంచార్జ్ కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, అడపా ఆనంద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారుల హామీతో గిరిజనుల ప్రజా ఉద్యమం విరమణ.





**ఏలేశ్వరం , పెన్ పవర్, జనవరి 23 :** గొంటువానిపాలెం ఆర్ అండ్ బి రహదారి నిర్మించాలని చేపట్టిన గిరిజన ప్రజా ఉద్యమం ఆర్ అండ్ బి అధికారుల హామీతో శుక్రవారం తెరపడింది. గత రెండు రోజులుగా గిరిజనులు చేపట్టిన ఉద్యమం శుక్రవారం నాడు తీవ్రతరం అయ్యే పరిస్థితి నెలకొంది. ఉదయం రమణయ్యపేట వద్ద ఆందోళన చేపట్టిన గిరిజనులకు మద్దతుగా రాజవొమ్మంగి జడ్పిటిసి ఆధ్వర్యంలో జె.అన్నవరం వద్ద గిరిజనులు పూర్తిగా ట్రాఫిక్ ను స్థంభింప చేశారు.గొంటువానిపాలెం ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం ప్రారంభించే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. సంబంధిత అధికారులు లేదా నాయకులు వ్రాతపూర్వకంగా స్పష్టమైన హామీ ఇస్తేనే ఉద్యమం నిలుపుదల చేస్తామని మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలిపారు. దీంతో గత రెండు రోజులుగా ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుండి జె. అన్నవరం వరకు గల సుమారు 11 కిలోమీటర్ల రహదారి నిర్మాణాలు కోరుతూ గిరిజన సంఘం నిర్వహించిన నిరవధిక ఆందోళన ఆర్ అండ్ బి డి.ఈ .ఈ. శుక్రవారం సాయంకాలం వ్రాత పూర్వక హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆందోళనకు నాయకత్వం వహించిన ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు మాట్లాడుతూ గతంలో ఐటిడిఏ అధికారి ఇచ్చినా హామీ నెరవేర లేనందున రాతపూర్వక హామీకి పట్టు పడడంతో అధికారులు సానుకూలంగా స్పందించారు. అయితే ఆర్ అండ్ బి డి.ఈ.ఈ. రాతపూర్వకంగా ఈ నెలాఖరులోగా కాంట్రాక్టర్ కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించడంతోపాటు ఫిబ్రవరి మొదటి వారంలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని పెద్దాపురం డివిజన్ ఆర్ అండ్ బి డి ఈ ఈ కే వీర రాఘవరావు రాసి ఇచ్చారన్నారు. హామీ నిలబెట్టుకుని పనులు మొదలు పెట్టకపోతే గిరిజనులతో మరింతగా ప్రజా ఉద్యమాన్ని చేపట్టి ఆందోళన తీవ్రతరం చేస్తామని రామారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డి.ఎస్.పి కె శ్రీహరి రాజు, ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు, ప్రత్తిపాడు ఎస్ఐ, ఆర్ అండ్ బి ఏ ఈ ఉదయ్ కిరణ్, పోలవరం జిల్లా సిపిఎం కార్యదర్శి బొప్పన కిరణ్,కార్యవర్గ సభ్యురాలు మట్ల వాణిశ్రీ, రాజవొమ్మంగి జడ్పిటిసి వడుగుల జ్యోతి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిమలిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా సిపిఎం కమిటీ సభ్యుడు కె. శాంతిరాజు, గిరిజన సంఘం నాయకుడు తీగల శ్రీనివాస్, సర్పంచులు మురళి కృష్ణ, కోన్ల సూరిబాబు, కుంజం జగన్నాథం, సవిరాల చంద్రుడు, కె వెంకటలక్ష్మి తో పాటు గిరిజన సంఘం నాయకులు, గిరిజనులు ఉన్నారు. కాగా శాంతిభద్రతకు భంగం కలగకుండా పోలీస్ శాఖ అప్రమత్తమయ్యింది.



## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు జాతీయ పురస్కారం




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ డి.సత్యలతను శ్రీ శ్రీ కళావేదిక సాహిత్య సాంస్కృతిక పట్టాభిషేక మహోత్సవం, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారం విజయవాడలో అందుకున్నారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. చెన్నారావు ఇతర అధ్యాపకులు అభినందించారు.

## జగ్గంపేటలో ఘనంగా పరాక్రమ దివాస్

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆద్వర్యంలో హిస్టరీ ఆద్యాపకులు ఆర్.శ్రీను నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సంధర్భంగా ఆయన వారసత్వాన్ని పురస్కరించుకుని పరాక్రమ దివాస్ నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర ఉద్యమంలో చేసిన ధైర్యసాహసాలను మరియు సంకల్పాన్ని ప్రదర్శించడంలో పరాక్రమ దివస్ కు గొప్ప ప్రాముఖ్యత ఉందని ప్రిన్సిపాల్



చెన్నారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23**: తెలుగుదేశం పార్టీ యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి, మానవ వనరుల శాఖ మంత్రి, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించి పలు సామాజిక కార్యక్రమాలు చేశారు. అందులో భాగంగా పలు కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, పేదలకు వస్త్ర దానాలు చేశారు. ఈ సందర్భంగా పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేస్తున్న అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు స్ఫూర్తిగా తీసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దిక్సూచిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. తండ్రికి తగిన రాజకీయ వారసుడుగా దూరదృష్టి విజన్ ఉన్న సమర్ధత, నిజాయితీ గల నేతగా నారా లోకేష్ ప్రజాభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23:** జగ్గంపేట సుభాష్ వీధిలో స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు ఆ వీధి ప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, డాక్టర్ బచ్చు ప్రసాద్, అడ్వకేట్ దారా శ్రీనివాస్ తదితరులు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు స్వీట్స్ చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నేతాజీ జయంతి నాటికి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో ఆవిష్కరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వెలిశెట్టి బుజ్జి, కొత్త నాగు వీర్రాజు, కొత్త నాగేశ్వరరావు, బోండా శ్రీను, బోండా కాశి, సాదు నాగేశ్వరరావు, కంచర్ల గోపి, సమయమంతుల వెంకటేశ్వరరావు, కిరాణా కొట్టు దారా శ్రీను సుభాష్ వీధి పెద్దలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో జాతీయ ఓటర్ల దినోత్సవం




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 23:** 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శుక్రవారం ఎన్నికల అధికారులు నిర్వహించారు. జనవరి 25 నేషనల్ ఓటర్స్ డే ను పురస్కరించుకుని ఈ సి ఆదేశాల మేరకు జగ్గంపేట తహసీల్దార్ జెవిఆర్ రమేష్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎల్. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ఆర్టీసీ కాంప్లెక్స్ సెంటర్ లో మానవహారం, జాతీయ ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ఆవరణలో తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. ఓటు వజ్రాయుధం వంటిదని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్.పార్థసారథి, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## రీప్లేస్ మెంట్ కష్టమే.. అక్షర్ పటేల్ గాయంతో టీమిండియాకు కొత్త సమస్య




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య మరి కొన్ని గంటల్లో రెండో టీ20 ప్రారంభం కానుంది. శుక్రవారం (జనవరి 23) రాయ్‌పూర్ వేదికగా షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియం మ్యాచ్ కు ఆతిధ్యమిస్తుంది. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో తొలి టీ20 మ్యాచ్ లో గెలిచిన టీమిండియా ప్రస్తుతం 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఫస్ట్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ మెరుపు బ్యాటింగ్‌తో గ్రాండ్ విక్టరీ అందుకున్న సూర్యకుమార్ సేన అదే జోరును రాయ్‌పూర్‌లోనూ కొనసాగించి సిరీస్‌లో 20తో ముందంజ వేయాలని చూస్తోంది. మరోవైపు ఇండియాకు ఎలాగైనా షాక్ ఇవ్వాలని న్యూజిలాండ్ బరిలోకి దిగుతోంది. రెండో వన్డేకు ముందు భారత జట్టుకు ఊహించని సమస్య వచ్చి చేరింది. టీమిండియా ఆల్ రౌండర్.. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ రెండో టీ20 ఆడడం అనుమానంగా మారింది. తొలి వన్డేలో బౌలింగ్ వేస్తున్నప్పుడు రిటర్న్ క్యాచ్ అందుకునే క్రమంలో అక్షర్ గాయపడ్డాడు. గాయం కావడంతో ఓవర్ మధ్యలోనే గ్రౌండ్ వదిలి వెళ్ళిపోయాడు. దీంతో మిగిలిన ఓవర్ ను అభిషేక్ శర్మ పూర్తి చేశాడు. రెండో టీ20కి అక్షర్ అందుబాటులో లేకపోతే అతని రీప్లేస్ మెంట్ కష్టంగా మారుతుంది. కుల్దీప్ యాదవ్ జట్టులోకి వస్తే బ్యాటింగ్ డెప్త్ తగ్గుతుంది. ఒకవేళ హర్షిత్ రానాకు అవకాశం ఇస్తే జట్టులో వరుణ్ చక్రవర్తి ఒక్కడే స్పిన్నర్ గా ఉంటాడు. దీంతో ఇప్పుడు అక్షర్ ను రీప్లేస్ చేయడం పెద్ద సవాలుగా మారింది.

**చాశ్రీంశీ =ఘుం :భౌూ లో గుజరాత్ గెలుపు బాట**

బ్యాటింగ్ డెప్త్ తగ్గినా స్పిన్ అవసరం కావడంతో రెండో టీ20లో కుల్దీప్ కు ఛాన్స్ దక్కొచ్చు. ఈ ఒక్క మార్పుతోనే టీమిండియా బరిలోకి దిగే అవకాశం ఉంది. అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ను ఆరంభించనున్నారు. బ్యాకప్ వికెట్ కీపర్ ఇషాన్ కిషాన్ మూడో స్థానంలో ఆడతాడు. నాలుగో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ బ్యాటింగ్ కు వస్తాడు. ఐదో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య స్థానానికి ఎలాంటి ఢోఖా లేదు. ఆరో స్థానంలో రింకూ సింగ్.. ఏడో స్థానంలో శివమ్ దూబే ఆడతారు. ఎనిమిదో స్థానంలో వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ ఫిట్ గా లేకపోతే కుల్దీప్ జట్టులోకి రానున్నాడు. వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా,అర్షదీప్ సింగ్ స్పెషలిస్ట్ బౌలర్లుగా కొనసాగుతారు.

## 14వ స్థానంలో ఉన్న స్కాట్లాండ్ వరల్డ్ కప్‌కు క్వాలిఫై.. కారణమిదే!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, శ్రీలంక సంయుక్తంగా అతిథ్యమిస్తోన్న 2026 టీ20 వరల్డ్ కప్ ఆడకూడదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిర్ణయించుకుంది. దీంతో టీ20 వరల్డ్ కప్ టోర్నీలో బంగ్లా ఆడుతుందా.. లేదా..? అని గత కొద్దిరోజులుగా నెలకొన్న సందిగ్ధానికి తెరపడింది. టోర్నీ నుంచి బంగ్లా వైదొలగడంతో ఆ జట్టు స్థానంలో మరో టీమ్‌ను ఐసీసీ భర్తీ చేయనుంది. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ రావడం దాదాపు ఖరారైంది. అయితే స్కాట్లాండ్ వరల్డ్ ర్యాంకింగ్స్ లో 14 వ స్థానంలో ఉంది. అలాంటి జట్టు వరల్డ్ కప్ కప్ కు అర్హత సాధిస్తుందా అనే అనుమానాలు ఉన్నాయి.

**టార్చ్ లైట్లు**

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ లో స్కాట్లాండ్ ప్రస్తుతం 14వ స్థానంలో ఉంది. రిచీ బెర్రింగ్టన్ కెప్టెన్సీలోని స్కాట్లాండ్ యూరోపియన్ క్వాలిఫయర్స్ ద్వారా టీ20 ప్రపంచ కప్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యారు, నెదర్లాండ్స్, ఇటలీ, జెర్సీల తర్వాత నాల్గవ స్థానంలో నిలిచారు. ఐసీసీ ర్యాంకింగ్స్ లో స్కాట్లాండ్ కంటే ముందున్న 13 జట్లు వరల్డ్ కప్ కు క్వాలిఫై అయ్యాయి. ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్,న్యూజిలాండ్, సౌతాఫ్రికా, వెస్టిండీస్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, ఐర్లాండ్,జింబాబ్వే, నెదర్లాండ్స్ టాప్ -13 లో ఉన్నాయి. దీంతో ఆ తర్వాత స్థానంలో స్కాట్లాండ్.. బంగ్లాదేశ్ కు రీప్లేస్ గా రానుంది.

**ఇండియాలో నాలుగు లీగ్ మ్యాచ్ లు:**

భారత్, శ్రీలంక ఆతిథ్య దేశాలుగా 2026, ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8వ తేదీ వరకు టీ20 వరల్డ్ కప్ జరగనుంది. టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ప్రకారం ఇండియాలో బంగ్లాదేశ్ మొత్తం నాలుగు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. మూడు కోల్‌కతాలో ఒకటి ముంబైలో జరగనుంది. ఫిబ్రవరి 7న వెస్టిండీస్, ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లాండ్ తో కోల్‌కతాలో మ్యాచ్ లు ఆడనుంది. ఫిబ్రవరి 17న ముంబైలో నేపాల్‌తో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ షెడ్యూల్ ను స్కాట్లాండ్ రీప్లేస్ చేయనుంది.

**అసలేం జరిగిందంటే..?**

ఇటీవల బంగ్లాదేశ్, ఇండియా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణించాయి. దీంతో వరల్డ్ కప్ లో బంగ్లాదేశ్ తాము ఆడబోయే మ్యాచ్ లను ఇండియా బయట తటస్థ వేదికలకు తరలించాలని బ్లంగా క్రికెట్ బోర్డు ఐసీసీని కోరింది. లేదంటే తమ జట్టును గ్రూప్‌సి నుంచి గ్రూప్‌బికి మార్చాలని మరో ప్రతిపాదన తీసుకొచ్చింది. అయితే.. ఇప్పటికే టోర్నీ షెడ్యూల్ ఫిక్స్ కావడంతో బీసీబీ అభ్యర్థనలను ఐసీసీ తిరస్కరించింది. ఇండియాలో ఆడాల్సిందేనని.. లేదంటే టోర్నీ నుంచి తప్పుకోవాలని ఐసీసీ అల్టిమేటం జారీ చేసింది. దీంతో ఇండియాలో ఆడేందుకు ఇష్టపడని బంగ్లాదేశ్ వరల్డ్ కప్ టోర్నీ నుంచి తప్పుకుంటున్నట్లు గురువారం (జనవరి 22) ప్రకటించింది.

**టీ20 వరల్డ్ కప్ కు అర్హత సాధించిన 20 జట్ల లిస్ట్ ఇదే:**

భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, వెస్టిండీస్, స్కాట్లాండ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఐర్లాండ్, కెనడా, ఇటలీ, నెదర్లాండ్స్, జింబాబ్వే, నమీబియా, ఒమన్, నేపాల్, యూఏఈ

## పవర్‌ప్లేలో నా విధ్వంసానికి కారణం అదే.. నా దూకుడైన ఆటకు అతనే స్ఫూర్తి: అభిషేక్ శర్మ

- తన దూకుడుకు రోహిత్ శర్మే స్ఫూర్తి అని చెప్పిన అభిషేక్
- పవర్‌ప్లేలో జట్టుకు మెరుగైన ఆరంభాలు ఇవ్వాలనేదే తన టార్గెట్ అన్న యువ బ్యాటర్
- ప్రత్యర్థి బౌలర్లకు అనుగుణంగా ప్రత్యేకంగా ప్రాక్టీస్ చేస్తానని వెల్లడి
- టీ20 ప్రపంచకప్ కోసం పక్కా ప్రణాళికతో ఉన్నట్లు స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ తన దూకుడైన ఆటతీరు వెనుక ఉన్న స్ఫూర్తి ఎవరో చెప్పాడు. భారత జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అడుగుజాడల్లోనే తాను నడుస్తున్నానని, పవర్‌ప్లేలో జట్టుకు మెరుగైన ఆరంభాలు ఇవ్వడమే తన లక్ష్యమని స్పష్టం చేశాడు. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో తన సన్నద్ధతపై అభిషేక్ మాట్లాడాడు."రోహిత్ భాయ్ దేశం కోసం ఎంతో చేశాడు. ముఖ్యంగా పవర్‌ప్లేలో అతను ఇచ్చే ఆరంభాలు అద్భుతం. నేను జట్టులోకి వచ్చినప్పుడు కోచ్, కెప్టెన్ కూడా నా నుంచి అదే ఆశించారు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడటం నా శైలికి సరిగ్గా సరిపోతుంది. అందుకే రోహిత్ అడుగుజాడల్లో నడుస్తూ, జట్టు కోసం రాణించడం సంతోషంగా ఉంది" అని జియోస్టార్‌తో మాట్లాడుతూ అభిషేక్ తెలిపాడు. మొన్న న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో అభిషేక్ 84 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే.ప్రత్యర్థి జట్లలోని బౌలర్లను ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా ప్రాక్టీస్ చేస్తానని అభిషేక్ వివరించాడు. "సిరీస్‌కు ముందు సమయం దొరికితే, నేను ఎదుర్కోబోయే బౌలర్లను దృష్టిలో ఉంచుకుని సాధన చేస్తాను. ప్రపంచకప్‌లో బౌలర్లు నాకు అంత సులువుగా పరుగులు ఇవ్వరని తెలుసు. అందుకే దానికి తగ్గట్టుగా సిద్ధమవుతున్నాను" అని పేర్కొన్నాడు. బ్యాటింగ్‌లో మెరుగైన ఫలితాల కోసం తన బ్యాక్‌లిఫ్ట్‌లో చిన్న మార్పు చేసుకున్నానని, దీనివల్ల బంతిని ఎదుర్కోవడం మరింత సులభమైందని అభిషేక్ చెప్పాడు.

## 'పుష్ప 3' కోసం స్పెషల్ ఆఫీస్!



**రోజ్ సర్దానా ఆధునిక గ్లామర్‌ను నిశ్శబ్ద చక్కదనంతో పునర్నిర్వచించింది**

'పుష్ప' ఫ్రాంచైజీ నుంచి 'పుష్ప : ది ర్యాంపేజ్' కోసం ప్రేక్షకుల్లో అప్పుడే ఆసక్తి మొదలైపోయింది. హీరో అల్లు అర్జున్-దర్శకుడు సుకుమార్ వేర్వేరు ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్నా? 'పుష్ప 3' మాత్రం నిరంతరం సోషల్ మీడియాలో చర్చకొస్తూనే ఉంది. ఆ సినిమా ఎప్పుడు మొదలు పెడతారు? ఎప్పుడు రిలీజ్ చేస్తారు? అన్న అంశాలపై రకరకాల గెస్సింగ్స్ తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రాజెక్ట్ గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మూడవ భాగంలో పుష్పరాజ్ తన సామ్రాజ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి ఎలా విస్తరించాడు ? ప్రత్యర్థులపై అతని దండయాత్ర ఎలా సాగిందనేది ప్రధానాంశంగా




ఉండబోతోందిట. బన్నీ పాత్ర 'పుష్ప' రెండు భాగాలను మించి రెట్టింపు ఎనర్జీతో సాగుతుందని వినిపిస్తోంది. అప్పుడే ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా మొదలైనట్లు సన్నిహిత వర్గాల సమాచారం. ఇప్పటికే హైదరాబాద్‌లో 'పుష్ప 3' కోసం ప్రత్యేకంగా ఒక ఆఫీస్‌ను ఏర్పాటు చేసారట. సుకుమార్ అండ్ టీమ్ ఆఫీస్ అడ్డాగా పని చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి సుకుమార్ రైటింగ్ టీమ్ స్పెషల్ గా వర్క్ చేస్తోందట. సుకుమార్ ఆదేశాల మేరకు లీడ్స్ వదిలిన పాయింట్స్ నుంచి స్టోరీ ని బిల్డ్ చేస్తున్నారట. చిత్తూరు జపాన్ కథని ఎలా తీర్చిదిద్దితే బాగుంటుంది అన్న ఐడియా పై స్టోరీ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది.దీనికి సంబంధించి అవసరం మేర స్పాట్ కు వెళ్లడం..అవసరమైన సమాచారం సేకరించడం వంటివి వెంట వెంటనే జరుగుతున్నాయట. టీమ్ అంతా ఐక్యంగా పని చేయడం కోసమే సుకుమార్ మిగతా సినిమాలతో సంబంధం లేకుండా 'పుష్ప 3' కోసమే ప్రత్యేకంగా ఆఫీస్ తీసినట్లు తెలుస్తోంది. సుకుమార్ పుష్పని ఓ యూనివర్స్ గా మార్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఇప్పటికే కోలీవుడ్, టాలీవుడ్ లో యూనిర్స్ ట్రెండ్ కొనసాగుతోంది. అందులో 'పుష్ప' పాన్ ఇండియాలో 2400 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ప్రాజెక్ట్ .కాబట్టి యూనివర్స్ క్రియేట్ చేసినా ఆలోచించాల్సిన పనిలేదు. 'పుష్ప 3' హీరో బన్నీ నే. అందులో ఎలాంటి సందేహం లేదు. 2028లో ఈ ప్రాజెక్ట్ రిలీజ్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. ఒక వేళ యూనివర్స్ లోకి తీసుకొస్తే గనుక అక్కడ నుంచి హీరోలే మారే అవకాశం ఉంది. ప్రస్తుతం సుకుమార్ రామ్ చరణ్ తో తెరకెక్కించే సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. అటు బన్నీ అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. వీళ్లిద్దరు ఫ్రీ అవ్వడానికి ఎలా లేదన్నా ఏడాదిన్నర సమయం పడుతుంది.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965